RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 131, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 22 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-



కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ...

## పేదరికంలో 44.7 శాతం మంది

- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్
- పేదరికంలో మగ్గుతున్న 44.7 శాతం జనాభా
- భారీగా పడిపోయిన తలసరి ఆదాయం, దేశ జీడీపీ
- రాజకీయ అస్థిరత, ద్రవ్యోల్బణమే ప్రధాన కారణాలు

## తనపై కక్ష కట్టారంటూ సింగరేణి కార్మికులకు కవిత లేఖ




బీఆర్ఎస్ పార్టీలో కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలి

రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది




## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత

గురువారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్న సీఆర్పీఎఫ్ బలగాలు

24 గంటలూ రక్షణ కల్పించేందుకు అదనపు బలగాల మోహరింపు

సీఎంపై దాడి ఘటనను సీరియస్ గా పరిగణించిన కేంద్రం




## ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి సముద్రంలోకి 15 లక్షల క్యూసెక్కుల నీరు

ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో **5,05,976** క్యూసెక్కులు

ధవళేశ్వరం ప్రాజెక్టు నుంచి **9,84,339** క్యూసెక్కుల వరద సముద్రంలోకి

# సీఆర్డీఏ పరిధిలో అభివృద్ధికి రూ.904 కోట్ల మంజూరు

- రాజధాని ప్రాంతంలో కొన్ని సంస్థలకు భూ కేటాయింపులు
- జిల్లాల పునర్విభజన, పలు జిల్లాల పేర్ల మార్పు
- కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన చర్చ
- పెరోల్ అంశం, ఎమ్మెల్యేలు-మంత్రుల ప్రవర్తనపై సమీక్ష
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు
- జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన అంశాలు
- మంత్రులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన విషయాలపై స్పష్టమైన మార్గదర్శకాలు



అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలపగా.. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదముద్ర వేసింది.. అధికారిక భాష కమిషన్ పేరు మార్పునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష సంఘం.'గా మార్పునకు ఆమోదముద్ర పడింది.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు మిగతా..2లో

## ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు..

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం కరెక్ట్ కాదు..

పెరోల్ లాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి

ఆ ఏడుగురు ఎమ్మెల్యేలపై లోకేశ్ సీరియస్..

పార్టీ, ప్రభుత్వానికి నష్టం అంటూ ఫైర్




అమరావతి: పలువురు టీడీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేల వివాదాస్పద ఘటనలకు సంబంధించి మంత్రుల దగ్గర లోకేశ్ ప్రస్తావించారు. దగ్గుబాటి ప్రసాద్, కూన రవి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నజీర్ అహ్మద్ అంశాలు కీలకంగా చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఏడుగురు ఎమ్మెల్యేల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారంటూ మంత్రి లోకేశ్ అన్నారు. కొందరు ఎమ్మెల్యేల తీరు ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలిగించేలా ఉంది అంటూ మిగతా..2లో

## అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది

### అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కల్యాణ్ ఆగ్రహం


వివరాలు 2లో..

అమరావతి: ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో

## కాళేశ్వరం నివేదిక.. హై కోర్టులో వాడివేడిగా వాదనలు

కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు

కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్


వివరాలు 2లో..

హైదరాబాద్,: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో (గురువారం) విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది

# ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు..

- ★తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం
- ★రోల్ మోడల్‌గా భూభారతి
- ★మూసీలో గోదావరిని పారిస్తాం
- ★365 రోజులూ గోదావరి నీళ్లు పారేలా చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


వివరాలు 2లో..

### హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'

హైదరాబాద్: తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. 2034 నాటికి ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని ధీమా వ్యక్తంచేశారు. 'నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హైటెక్‌సిటీకి పునాది వేసినప్పుడు కొందరు దానిని హేళన చేశారు. నేడు మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ కూడా కొందరికి ఇష్టం లేక విమర్శలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ -500 జాబితాలోని కంపెనీల్లో హైదరాబాద్‌లోనే 85 ఉన్నాయి. ఐటీ కంపెనీల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తోంది. హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'అని పేర్కొన్నారు.

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం



**మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..**

**మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు**

**రూ.400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి**

**ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైడ్రా చర్యలు**

**కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి**

హైదరాబాద్: హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ.400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో మిగతా..2లో

విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..

## ప్రతిపాదిస్తూ సంతకం చేసిన సోనియా




ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఆయన పేరును ప్రతిపాదించిన సోనియాగాంధీ సహా 20 మంది ఎంపీలు

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డి

## మేడారం మహా జాతరకు భారీగా నిధులు..

### రూ. 150 కోట్లు మంజూరు చేసిన సర్కార్

జాతరకు 5 నెలల ముందే నిధుల విడుదల

2024 జాతర కంటే రూ. 45 కోట్లు అధికం

వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర

కోటిన్నరకు పైగా భక్తులు వస్తారని అంచనా



### కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ..
## పేదరికంలో 44.7 శాతం మంది

ఢిల్లీ: పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దేశ జనాభాలో దాదాపు సగం మంది, అంటే 44.7 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని ప్రపంచ బ్యాంకు తాజా నివేదికలో వెల్లడించడం అక్కడి దయనీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పడిపోతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి సమస్యలు దేశాన్ని ప్రమాదకర స్థితికి చేర్చాయి. ప్రపంచ బ్యాంకు 2025 నివేదిక ప్రకారం, రోజుకు 4.20 డాలర్ల (సుమారు రూ. 350) కంటే తక్కువ సంపాదిస్తున్న వారిని పేదలుగా పరిగణించగా, పాకిస్తాన్‌లో దాదాపు 44.7 శాతం మంది ఈ కేటగిరీలో ఉన్నారు. అంతకంటే దారుణమైన విషయం ఏమిటంటే, దేశ జనాభాలో 16.5 శాతం మంది, అంటే సుమారు 3.98 కోట్ల ప్రజలు తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారు. వీరి రోజువారీ ఆదాయం 3 డాలర్ల (సుమారు రూ. 250) కంటే తక్కువగా ఉంది. గతంలో ఈ సంఖ్య కేవలం 4.9 శాతంగా ఉండగా, ఇప్పుడు ఒక్కసారిగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పాకిస్తాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం, దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. 2022లో 1,766 డాలర్లుగా ఉన్న తలసరి ఆదాయం, 2023 నాటికి 1,568 డాలర్లకు పడిపోయింది. అంటే, ఏడాది కాలంలో 11.38 శాతం క్షీణత నమోదైంది. ఇదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం కూడా 375 బిలియన్ డాలర్ల నుంచి 341.6 బిలియన్ డాలర్లకు తగ్గిపోయింది. దేశంలో ద్రవ్యోల్బణం కూడా ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఈ ఏడాది జులైలో వార్షిక ద్రవ్యోల్బణం 4.1 శాతానికి చేరింది. 2024 డిసెంబర్ తర్వాత అత్యధిక స్థాయి కావడం గమనార్హం. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధన ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యుల కొనుగోలు శక్తి దెబ్బతింది. కుటుంబాలు భోజనం, విద్య, వైద్యం వంటి నిత్యావసర ఖర్చులను తగ్గించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వం కూడా తాజా బడ్జెట్‌లో విద్యకు 44 శాతం, వైద్యంపై నామమాత్రంగా జీడీపీలో ఒక శాతం మాత్రమే కేటాయించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రాంతీయ అసమానతలు కూడా ఈ సంక్షోభాన్ని మరింత జటిలం చేస్తున్నాయి. కరాచీ, లాహోర్, ఇస్లామాబాద్ వంటి నగరాలు అభివృద్ధి చెందుతుండగా, బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తుఖ్వా వంటి ప్రాంతాలు వెనుకబడిపోయాయి. ఈ అసమానత ప్రజలలో అసంతృప్తిని, సామాజిక అశాంతిని పెంచుతోందని 'పాకిస్తాన్ అబ్జర్వర్' పత్రికలోని ఒక కథనం విశ్లేషించింది.

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్పందిస్తూ.. రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ రోజు ఉదయం సీఆర్పీఎఫ్ బలగాలు సీఎం నివాసానికి చేరుకున్నాయి. సీఎం భద్రత బాధ్యతలను ఢిల్లీ పోలీసుల నుంచి స్వీకరించాయి. సీఎం వ్యక్తిగత భద్రతతో పాటు సీఎం నివాసానికి, క్యాంపు కార్యాలయానికి 24 గంటలూ భద్రత కల్పించేందుకు అధికారులు అదనపు బలగాలను మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో 20 మందికి పైగా సిబ్బంది, స్పెషల్ గార్డులు, డ్రైవర్లు, ఎస్కార్ట్ వాహనాలను ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు సమకూర్చారు. కాగా, బుధవారం ఉదయం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా 'జన్ సున్ వాయి' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆమెపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తన సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినట్లు నటించిన ఓ వ్యక్తి ఆమె చెంపపై కొట్టాడు. వెంటనే స్పందించిన సీఎం సెక్యూరిటీ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. సీఎంను ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

### విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..
## ప్రతిపాదిస్తూ సంతకం చేసిన సోనియా

ఢిల్లీ: దేశ ఉపరాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. తెలంగాణకు చెందిన ప్రముఖ న్యాయకోవిదుడు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విపక్ష ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచారు. ఈరోజు ఆయన తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీతో పాటు కూటమికి చెందిన 20 మంది ఎంపీలు ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయడం విశేషం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆయన, న్యాయవ్యవస్థలో అంచెలంచెలుగా ఎదిగారు. 2005 నుంచి 2007 వరకు గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది, 2007 నుంచి 2011 వరకు సేవలు అందించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి పదవీ విరమణ చేశాక, గోవా రాష్ట్రానికి లోకాయుక్తగా కూడా ఆయన పనిచేశారు. జగదీప్ ధన?ఢ్ ఇటీవల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. అధికార ఎన్డీఏ కూటమి తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ను నిలిపిన సంగతి విదితమే.

## కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి కొండా సురేఖ

హైదరాబాద్: బీఆర్ఎస్, బీజేపీలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విష ప్రచారం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ఆమె తోసిపుచ్చారు. ఏ పార్టీలోనైనా వర్గపోరు సహజమేనని, సమయం వచ్చినప్పుడు అవి బయటపడతాయని, వాటిని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణపై వివక్ష ఉందని, అందుకే రాష్ట్రానికి యూరియా కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నారని సురేఖ ఆరోపించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని విమర్శించారు. వారికి మోదీ భజనపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బట్టబయలైందని మంత్రి సురేఖ అన్నారు. ఈ కుంభకోణానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే ప్రధాన సూత్రధారి అని నివేదిక స్పష్టం చేసిందని ఆరోపించారు. నిజాలు బయటపడటంతో బీఆర్ఎస్ నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన ఓటు చోరీ ఉద్యమానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన వస్తోందని, దొంగ ఓట్లతోనే బీజేపీ అనేక రాష్ట్రాల్లో గెలుస్తోందని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కొండా సురేఖ తెలిపారు. నాలాల ఆక్రమణలే నగరం ముంపునకు గురవడానికి ప్రధాన కారణమని గుర్తించామని, వాటిని తొలగించేందుకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే వరంగల్‌ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికే అండగా నిలుస్తారని ఆమె స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు..

మొదటి పేజి తరువాయి

ఏడుగురు ఎమ్మెల్యేల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారంటూ మంత్రి లోకేశ్ అన్నారు. కొందరు ఎమ్మెల్యేల తీరు ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలిగించేలా ఉంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేశ్. పెరోల్ లాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి అనితకు లోకేశ్ సూచించారు. ఇక, రాష్ట్రంలో వైసీపీ క్రిమినల్ మాఫియాను ధీటుగా ఎదుర్కొందామని మంత్రులతో లోకేశ్ అన్నారు. తొలుత ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మీద విష ప్రచారం చేసిన వాళ్లు ఇప్పుడు మంత్రుల స్థాయిని దాటి, ఇప్పుడు ఎమ్మెల్యేల మీద కుట్రల పన్నుతున్నారని లోకేశ్ ధ్వజమెత్తారు. తప్పు ఎవరిదైనా శ్రీశైలం ఎమ్మెల్యే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం సరికాదన్నారు లోకేశ్. ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్న సమయంలో కొందరు ఎమ్మెల్యేల తీరు చెడ్డ పేరు తెస్తోందని సీరియస్ అయ్యారు. దగ్గుబాటి ప్రసాద్(అనంతపురం), బుడ్డా రాజశేఖర్ రెడ్డి(శ్రీశైలం), కొలికిపూడి శ్రీనివాసరావు(తిరువూరు), నజీర్ అహ్మద్(గుంటూరు ఈస్ట్), కూన రవికుమార్(ఆముదాలవలస) ల పేర్లను మంత్రుల దగ్గర ప్రస్తావించారు లోకేశ్. ప్రతి ఇంఛార్జ్ మంత్రి తన పరిధిలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయకపోతే ఎలా అని లోకేశ్ ప్రశ్నించినట్లు సమాచారం. మంత్రి వర్గ సమావేశంలో కొంత కీలక చర్చ జరిగింది. అజెండా సమావేశం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని రాజకీయ అంశాల గురించి ప్రస్తావించారు. కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలి తలనొప్పిగా ఉందని చంద్రబాబు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. క్యాబినెట్ సమావేశానికి ముందు మంత్రి లోకేశ్ తో మంత్రులు లంచ్ మీటింగ్ లో పాల్గొన్నారు. అక్కడ కొంత కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. 8మంది ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై చర్చించారు. అందరూ క్రమశిక్షణగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేల వ్యవహారశైలితో ముఖ్యమంత్రి చంద్రబాబుకి కొంత ఇబ్బంది కలుగుతోంది. ముఖ్యంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవి, తిరువూరు ఎమ్మెల్యే, గూడురు ఎమ్మెల్యే సూనీల్ అంశాలు చర్చకు వంశాయి. లేడీ డాన్ అరుణ అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే సునీల్ లెటర్ ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఇకపై ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంత్రి చంద్రబాబు చెప్పినట్లు లోకేశ్ అన్నారు.

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

మొదటి పేజి తరువాయి

శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలోని అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ స్థలంలో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతో పాటు, 300 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన హోటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది. జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలను చేపట్టారు. భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

# సీఆర్డీఏ పరిధిలో అభివృద్ధికి రూ.904 కోట్ల మంజూరు



సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించారు మంత్రి కొలుసు పార్థసారథి.. ఇవాళ కేబినెట్ సమావేశంలో 33 అంశాలకు ఆమోదం లభించింది.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా %మీవీజు% పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడనుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు మంత్రి కొలుసు పార్థసారథి..

### సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం: సీఎం చంద్రబాబు

అమరావతి: "పరోపకారం పరమో ధర్మః" అనేది మన భారతీయ ధర్మమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎదుటివారికి, సమాజానికి సేవ చేయడం మన సంస్కృతిలో భాగమని, అందుకే మనది పుణ్యభూమి అయ్యిందని చెప్పారు. మనం బాగుండాలి.. మనతో పాటు నలుగురు బాగుండాలని నాడు "జన్మభూమి" కార్యక్రమం చేపట్టి సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో నేడు "జీరో పావర్టీ - పీ4" కార్యక్రమాన్ని తలపెట్టామని, దీనికి వస్తున్న స్పందన ఎంతో సంతృప్తినిస్తోందని వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల వేంకటేశ్వరస్వామికి 121 కిలోల బంగారం విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, భూరి విరాళాలు తితిదే చేపట్టే విద్య, వైద్యం వంటి సేవలకు ఎంతో ఉపకరిస్తుందని, ఎన్నో సత్కార్యాలకు దోహద పడుతుందన్నారు. డబ్బు సంపాదన కంటే.. దాన్ని తిరిగి సమాజంపై ఖర్చు చేయడమే ఎక్కువ తృప్తిని, నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అనడంలో సందేహం లేదని చెప్పారు. సమాజంలో సంపద సృష్టించిన ప్రతి ఒక్కరూ మంచి మనసుతో తిరిగి సమాజం కోసం వెచ్చించేందుకు ముందుకు రావాలని కోరారు. ఇదో గొప్ప ఆదర్శంగా నిలిచి ఎన్నో మార్పులకు నాంది పలకాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

### మేడారం మహా జాతరకు భారీగా నిధులు..
## రూ. 150 కోట్లు మంజూరు చేసిన సర్కార్

హైదరాబాద్: తెలంగాణలో జరిగే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతరకు ఐదు నెలల ముందే భారీగా నిధులు విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026లో జరగనున్న మేడారం జాతర ఏర్పాట్ల కోసం రూ. 150 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు ఈ మహా జాతర జరగనుంది. ఈ జాతరకు సుమారు కోటిన్నర మందికి పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించింది. గతంలో 2024 జాతర కోసం కేటాయించిన నిధుల కంటే ఈసారి అదనంగా రూ. 45 కోట్లు పెంచడం విశేషం. అంతేకాకుండా, సాధారణంగా జాతరకు కొన్ని రోజుల ముందు నిధులు విడుదల చేసే పద్ధతికి భిన్నంగా, ఈసారి ఐదు నెలల ముందుగానే నిధులను విడుదల చేయడంపై భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ముందస్తు చర్యల వల్ల అభివృద్ధి పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిధుల విడుదలపై మంత్రి సీతక్క స్పందిస్తూ జాతరకు భారీగా నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జాతర ప్రాముఖ్యతకు, భక్తుల మనోభావాలకు ఇస్తున్న గౌరవానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి సముద్రంలోకి 15 లక్షల క్యూసెక్కుల నీరు



అమరావతి: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా, గోదావరి నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దాదాపు 15 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తోంది. కృష్ణానది నుంచి దాదాపు 5 లక్షల క్యూసెక్కులు, గోదావరి నుంచి సుమారు 10 లక్షల క్యూసెక్కులు సముద్రం పాలవుతోంది. కృష్ణానది వరద ప్రభావంతో విజయవాడ ప్రకాశం బ్యారేజీకి నీరు భారీగా చేరుతోంది. ప్రస్తుతం (గురువారం ఉదయానికి) ఇన్‌ఫ్లో 5,05,976 క్యూసెక్కులు ఉండగా అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. నిన్న రాత్రి 10 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 48 అడుగులు కాగా.. గురువారం ఉదయానికి 50.8 అడుగుల మేర ప్రవహిస్తోంది. ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి పలు మండలాల్లోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద కల్యాణ కట్ట ప్రాంతం వరకు వరద నీరు చేరింది. స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు, విద్యుత్ స్తంభాలు నీటిలో మునిగిపోయాయి. ఇక ధవళేశ్వరం వద్ద 9,84,339 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవగా.. అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఆనకట్ట వద్ద 11.9 అడుగుల నీటి మట్టం నమోదైంది. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. నదీ పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## తనపై కక్ష కట్టారంటూ సింగరేణి కార్మికులకు కవిత లేఖ



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీలో కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే తనపైనే కక్ష కట్టారని ఆ పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. టీవీజీకేఎస్ గౌరవ అధ్యక్ష పదవి నుంచి తనను తొలగించడంపై కవిత స్పందిస్తూ సింగరేణి బొగ్గు గని కార్మికులకు కవిత బహిరంగ లేఖ రాశారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగిందని, కార్మికుల కోసం పోరాడుతున్న తనపై కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తన తండ్రి కేసీఆర్ కు తాను రాసిన లేఖను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కుట్ర జరుగుతోందని, వివిధ రూపాల్లో తనను వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తాను అమెరికా పర్యటనలో ఉండగా లేఖను బయటపెట్టారని, ప్రస్తుతం కూడా తాను అమెరికాలోనే ఉన్నానని తెలిపారు. తన కుమారుడిని యూనివర్సిటీలో చేర్పించేందుకు తాను ఇక్కడికి వచ్చిన సమయంలోనే కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీసులో టీవీజీకేఎస్ సమావేశం నిర్వహించారని ఆమె ఆరోపించారు. కాగా, టీవీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు కవిత శుభాకాంక్షలు తెలపడం విశేషం.

## ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు..

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'అని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో..

ఏటా రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి ఉందని సీఎం అన్నారు. అందుకే అంతర్జాతీయ స్థాయిలో సకల సౌకర్యాలతో అత్యాధునిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కోర్ అర్బన్ ప్రాంతంలో 39 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, 11 ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో రూ.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అపర్ణ ఇన్‌ఫ్రా సంస్థ గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మిస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి మిగిలిన 10 భవనాల నిర్మాణం పూర్తిచేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు.

రోల్ మోడల్‌గా భూభారతి

ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపేసి రెవెన్యూ సంస్కరణల్లో రోల్ మోడల్‌గా భూభారతిని తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా సీఎస్ఆర్ నిధులతో ఆయా కంపెనీల సహకారంతో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి తాలింలో రూ.30 కోట్లతో మూడు ఎకరాల విస్తీర్ణంలో భవనం నిర్మిస్తామని తెలిపారు. భవనంలో డీఆర్ఓ, ఆరుగురు ఎస్ఆర్ఓల ఆఫీసులు, వెయిటింగ్ హాల్, టోకెన్ సిస్టమ్, వివాహ రిసెప్షన్ కోసం ప్రత్యేక హాల్, ఫీడింగ్ రూమ్, చిన్నారుల కోసం క్రష్ సెంటర్, వృద్ధుల కోసం ర్యాంప్, వీల్‌చైర్ సదుపాయం, 300 కార్లకు పార్కింగ్, గ్రీన్ బిల్డింగ్, సెల్లార్ సిస్టమ్, కేఫ్ ఉంటాయని చెప్పారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరిన్ని విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

మూసీలో గోదావరిని పారిస్తాం

గోదావరి నదీ జలాలతో మూసీ నది ఏడాదంతా పారేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గోదావరి నుంచి 35 టీఎంసీల నీటిని గండిపేట, హిమాయత్‌సాగర్‌కు తరలించి 365 రోజులూ మూసీ నది స్వచ్ఛమైన నీటితో ప్రవహించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మూసీ సుందరీకరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీలను ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, మెట్రో రైల్ విస్తరణతో హైదరాబాద్‌లో రాత్రి సమయంలో కూడా మూసీ పరీవాహక ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తా మని చెప్పారు. బుధవారం గచ్చిబౌలిలోని తాలింలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని తెలిపారు. 1994 నుంచి 2014 వరకు పనిచేసిన ముఖ్యమంత్రులు హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు.

## అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది

"శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఘటనల్లో శాసనసభ్యుడు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. బాధ్యులపై నిబంధనల



ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది. 'మేము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాం. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తున్నాం. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

# కాళేశ్వరం నివేదిక.. హై కోర్టులో వాడివేడిగా వాదనలు

మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కాళేశ్వరం కమిషన్‌ను నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు.

ఎలాంటి ఆధారాలు లేవు.. న్యాయవాది సుందరం

కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో సుందరం వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయవాది సుందరం తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తూ వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయవాది సుందరం స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని సుందరం చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని సుందరం తెలిపారు.

నోటీసులు సరిగా ఇవ్వలేదు..న్యాయవాది సుందరం

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీష్‌రావుకు అందించలేదని న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిపై ప్రశ్నల వర్షం..

అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8బి కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు.

రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# ముస్లిం లీగ్ పార్టీ మహిళా

## జిల్లా అధ్యక్షురాలుగా నజీమా నియామకం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నజీమాను జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా నియమించారు. ఖమ్మం పట్టణ కమిటీ సమావేశంలో ఆమెకు ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షేక్ బాజీ బాబా మాట్లాడుతూ మహిళా సమస్యల మీద మహిళలకు అండగా మహిళా కమిటీ పని చేయాలని దానికి అధ్యక్షురాలుగా నియమితులైన నజీమా ఆ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించాలని పార్టీవలోపేతానికి మరింత ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన నజీమా మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఉన్న తాను పేద ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా ఇప్పటివరకు పాత్ర నిర్వహించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలో చేరిన తర్వాత ఆ బాధ్యత మరింత పెరిగిందని మహిళలు పేదలకు ఎటువంటి సమస్యలు ఉన్న వారి పక్షాన పోరాడుతానని తన ఎంపికకు కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబాకు అదే విధంగా రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకిల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, పట్టణ అధ్యక్షులు వసీం అక్రమ్, జక్రియ, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు డిమాండ్.



ఏన్కూర్ , నేటి శుభోదయం: ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు తెలిపారు.గురువారం ఏన్కూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బి.రామ్ చంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని,బకాయిపడిన ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని,హెల్త్ కార్డు ద్వారా వైద్యం అందెలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్, పిఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని,సిఆర్టి ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, గురుకుల టైం టేబుల్ ను సవరించాలని,కేజీబీవీ, మోడల్ స్కూల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వానికి అనేకమార్లు వినతిపత్రం అందించినప్పటికీ మంత్రులు,ఆఫీసర్ల తో కమిటీలు వేసిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెల దశలవారీగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఈఎస్పిసి నిర్ణయించిందన్నారు. మండల స్థాయి, జిల్లాస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెమోరాండాలు సమర్పించామని తెలియజేశారు.అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని ,అనివార్యం పరిస్థితిలో ఆగస్టు 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీదేవి, జే.పుల్లయ్య, సీనియర్ నాయకులు రాఘవరావు, శ్యామ్ కుమార్, జి.నాగరాజు, బి. సింగ్యా హతీరామ్, శ్రీధర్, వర్జీనియా, విజయశ్రీ, ఎం. నాగేశ్వరరావు, చంద్ర ప్రకాష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన కేఎస్ఆర్ టౌన్ షిప్ నూతన కమిటీ..!



కీసర, ఆగస్ట్ 21(నేటి శుభోదయ) : కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ 6వ వార్డ్ న్యూ కుందనపల్లి లోని కేఎస్ఆర్ టౌన్ షిప్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పసుపులేటి ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ రామ్ రెడ్డి, కోశాధికారిగా సుబుంకర్ పవన్ తో పాటు మొత్తం 21 మంది సభ్యులతో కొత్త కమిటీ ఏర్పడనుంది. ఈ కమిటీ 2025-27 రెండు సంవత్సరాల కాలపరిమితి వరకు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయనుంది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారి ఎమ్.ఎస్ చారీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పసుపులేటి ప్రతాప్ మాట్లాడుతూ కమిటీపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు కృతజ్ఞతలు. రాబోయే రెండు సంవత్సరాల పాటు కేఎస్ఆర్ టౌన్‌షిప్ అభివృద్ధి కోసం కృషి చేస్తాం. మౌలిక వసతుల సమస్యలు, రోడ్లు, పారిశుధ్యం, పార్కులు, భద్రతా సౌకర్యాలు వంటి అంశాలను ముఖ్యంగా పట్టించుకుంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నూతన కమిటీ ఎన్నికలను హర్షాతిరేకాలతో స్వాగతించారు.

# ఘనంగా మడూరి పూర్ణ పుట్టినరోజు వేడుకలు





ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగర మున్నూరు కాపు అధ్యక్షులు మడూరి పూర్ణచంద్రరావు పుట్టినరోజు వేడుకలు శ్రీరామ్ నగర్ రోడ్ 13 వారి స్వగృహంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. అందరి సమక్షంలో కేక్ కటింగ్ జరిగింది. వచ్చిన వారందరు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పెద్దలు లెజెండ్ నాయకులు పొదిల రవికుమార్, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు పసుపులేటి దేవేందర్, మున్నూరు కాపు జిల్లా మహిళా అధ్యక్షులు పగడాల మంజుల,చౌడం నరసింహరావు, జివివిఎల్ నరసింహరావు, జి శ్రీదేవి,మడూరి విజయలక్ష్మి, మడూరి నాగలక్ష్మి,మడూరి ప్రకాష్ రావు, మాటేటి రవి, ఎర్రా అప్పారావు, సి హెచ్ విప్లవ్ కుమార్, సంపటి నరసింహరావు, నల్లగట్ల సురేష్, మడూరి నరసింహరావు, సింగు శ్రీనివాసరావు, తిరుమల శెట్టి జయ ప్రకాష్, దాసరి మధు, మడూరి ఈశ్వర రాఘవ, వీరెల్ల రంజిత్, వీరెల్ల గోపి, గాలి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కర్ లతో కలిసి.. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ( పీఎంకే ఎస్ వై ) కింద అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల, సంరక్షణ చర్యలు చేపట్టాలని, స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

# బాధ్యత గల సారధి అభివృద్ధికి వారధి

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితం**
**గుండుగొలను వంతెన సాకారం**
**దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం**
**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**
**అవిశ్రాంత కృషిని కొనియాడుతూ ప్రజల హర్షం**
**త్వరలో వారధి ప్రారంభోత్సవానికి**
**అధికారుల సన్నాహం**

ఏలూరు, నేటి శుభోదయ ::: పదవిని హోదాగా కాకుండా ఒక బాధ్యతగా భావించే 'సారధి' అభివృద్ధికి ఎలా 'వారధి' వేయాలో





నిరూపిస్తున్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఒక సమస్య తన దృష్టికి వస్తే అది పరిష్కారానికి నోచుకునే వరకు అవిశ్రాంత కృషి చేస్తారని ప్రజల నమ్మకాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మరోసారి నిలబెట్టుకున్నారు. అందుకు భీమడోలు మండలం గుండుగొలను వద్ద ఏలూరు కాలవపై నిర్మాణం పూర్తయిన వంతెన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పనితీరుకు అద్దం పడుతుంది.

### వంతెన నిర్మాణాన్ని విస్మరించిన గత పాలకులు

వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం



గుత్తేదారు వంతెన నిర్మాణం ప్రారంభించారు. అయితే ఏలూరు కాలువపై అనుమతి తీసుకోకుండా, తమ శాఖ మార్గదర్శకాల మేరకు వంతెన నిర్మాణం చేపట్టనందున తక్షణం పనులు నిలిపి వేయాలని,



ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా స్లాబ్ దశ వరకు చేరిన వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. భీమడోలు మండలం గుండుగోలను వైపు వెళ్లే ప్రజలు వ్యతిరేక దిశలో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తూ తరచూ ప్రమాదాల బారిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ప్రజలు కనిపించిన ప్రజా ప్రతినిధులందరికీ గోడు వెళ్ళబోసుకున్నా పట్టించుకున్న నాధులే కరువయ్యారు.

### సమస్య తన దృష్టికి రాగానే రంగంలోకి దిగిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజల ఆశీస్సులతో ఎంపీగా ఘనవిజయం సాధించి భీమడోలు మండలం పర్యటనకు వెళ్లిన పుట్టా మహేష్ కుమార్ దృష్టికి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమ సమస్యను తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ ఏలూరు శాంతినగర్ లోని తన కార్యాలయంలో ఎన్.హెచ్.ఏ.ఐ., ఐడబ్ల్యూఏఐ అధికారులతో చర్చించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడం వల్ల అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్వయంగా పరిశీలించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.

### అనుమతి తీసుకొచ్చి నిర్మాణం పూర్తి చేసి

అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ను స్వయంగా కలిసి వంతెన నిర్మాణానికి అనుమతి కోరగా, సానుకూలంగా స్పందించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నిరంతర పర్యవేక్షణ వల్ల వంతెన నిర్మాణ







పనులు పూర్తయ్యాయి. అసంపూర్తిగా నిలిచిన వంతెన నిర్మాణ పనులు కొలిక్కి తీసుకువచ్చే దిశగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన కృషి ఫలించింది. త్వరలోనే వారిధి ప్రారంభోత్సవానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తాము చెప్పిందే తడువుగా సమస్య పరిష్కారం బాధ్యత తీసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కు స్థానిక ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి

**- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**రూ 39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు**
**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం**
**తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల



శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ



సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చొరవ చూపాలి - మాజీ ఎంపీ నామ

**రైతాంగానికి యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలి :మాజీ ఎంపీ నామ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా చూడాలని, యూరియా నిల్వలు కావాల్సిన మేర అందుబాటులో ఉంచి రైతులకు సకాలంలో అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక రైతు బిడ్డగా ఖమ్మం ప్రజల దీవెనలతో తనను రెండు సార్లు పార్లమెంట్‌కు పంపించినప్పుడు పార్లమెంట్‌లో రైతుల సమస్యల కోసం పోరాటం చేశానని అన్నారు. నాడు పార్లమెంట్ సాక్షిగా యూరియా లభ్యత విషయమై పలు లిఖిత పూర్వక ప్రశ్నలు సంధించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా సరైన సమయంలో పంపించాలని లేఖలు రాయడం తో పాటు, లోక్ సభలో మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఎరువుల సరఫరా కోసం రైల్వే వ్యాగన్లు అదనంగా అందుబాటులో కావాలని నాటి రైల్వేమంత్రిని కూడా



కలవడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటంతో పాటు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయాన్ని కూడా నామ గుర్తు చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాని ఎరువుల కొరత ఇవాళ వచ్చిందని ఆయన అన్నారు. అప్పుడు కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు తీసుకున్నందువల్ల ఎటువంటి ఇబ్బంది రాలేదని తెలిపారు. ఇప్పుడు మాత్రం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఎరువుల కోసం రైతులు పెద్ద క్యూలైన్లు కడుతున్నారని, యూరియా కోసం దుకాణాల ముందు పడిగాపులు పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని నామ ఆవేదన వ్యక్తం చేశారు. యూరియాను రైతులకు ఎక్కువ ధరలకు అమ్మకుండా, అవసరమైన మేరకు వారికీ తక్షణం అందించాలన్నారు. కొంతమంది వ్యాపారులు యూరియాతో పాటు ఇతర ఎరువులు, పురుగుమందులు కూడా కొనాలని రైతులపై ఒత్తిడి తేవడాన్ని అరికట్టాలని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యవసాయ అధికారులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎక్కువ ధరలకు అమ్ముతూ రైతులను ఇబ్బంది పెట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నామ డిమాండ్ చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎరువుల కోసం అల్లాడే పరిస్థితిని అరికట్టకపోతే పంటల దిగుబడి తగ్గి మార్కెట్‌లో ధరలు పెరిగి సామాన్య ప్రజలు కూడా కష్టాల్లో పడతారని నామ స్పష్టం చేశారు.

# సమాజంలో విలువలతో కూడిన జర్నలిస్టుగా పనిచేయడం అదృష్టం

## సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న పత్రికా రంగంలో జర్నలిస్టుగా పనిచేయడం ఎం%ం%తో అదృష్టమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్వి సూర్యనారాయణ అన్నారు. 1983 ఆగష్టులో ఇల్లందులో అడుగుపెట్టి వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేసిన సూర్యనారాయణ 42 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు గురువారం 42 వసంతాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడుతూ పాత్రికేయ రంగ విశిష్టతను వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయడానికి, సమాజానికి విశేషంగా సేవలందించడానికి ఎంతో బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి గొప్ప అవకాశాన్నిస్తుందని ఆయన అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే జర్నలిస్టుగా పనిచేసే అవకాశం తనకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేసారు. జీవితంలో ఒక ఉత్తమ జర్నలిస్టా రాణించాలనే తన ఆశయం దైవానుగ్రహంవల్ల ఇల్లందులోనే నెరవేరిందని, తన పాత్రికేయ ప్రస్థానంలో ఇల్లందు ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్లోనే తన పాత్రికేయ వృత్తి ప్రారంభమైనదని, ఈ రెండు దినపత్రికలు తనను ఒక మంచి జర్నలిస్టా తీర్చిదిద్దాయని, ఈ విషయం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వృత్తిలో ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులతో కలిసి




పనిచేసే అవకాశం తనకు లభించిందని, వృత్తిలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ, అంకితభావంతో విధులను నిర్వర్తించి ప్రజల ఆదరణ పొందటం ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం సమాజంలో జర్నలిస్టులు చాలా తక్కువమంది వుండేవారని, జర్నలిస్టులపట్ల ప్రజలకు ప్రత్యేక గౌరవం వుండేదని, అప్పట్లో జర్నలిస్టునని చెప్పుకోవడం గర్వకారణంగా వుండేదని అన్నారు. గతంలో జర్నలిస్టుగా పనిచేయాలనే ఆసక్తి చాలామందికి వుండేదని, కానీ సమకాలీన సామాజిక పరిస్థితులపట్ల చక్కటి అవగాహన, భాషాపరిజ్ఞానం, వృత్తిపట్ల అంకితభావం కలవారు మాత్రమే అప్పట్లో జర్నలిస్టులుగా ఎంపికయ్యేవారని ఆయన స్పష్టం చేసారు. నేడు పత్రికా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం విశేషంగా అభివృద్ధి చెందిందని, ఎటువంటి వ్యయప్రయాసలు లేకుండా జర్నలిస్టులు వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుంటారని అన్నారు. కాలానుగుణంగా దినదినాభివృద్ధి చెందుతున్న పత్రికా రంగంలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ అంకితభావంతో విధులను నిర్వర్తించి వృత్తి గౌరవాన్ని పెంచవలసిన బాధ్యత జర్నలిస్టులపై వుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైనదని, వార్తల రూపంలో వాస్తవాలను ప్రజలకు అందజేస్తున్న జర్నలిస్టులు అభినందనీయులని ప్రశంసించారు. ఆదర్శవంతమైన ఆశయాలతో తమ విశేష ప్రతిభా పాటవాలతో పాత్రికేయ రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలుచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. పాత్రికేయ రంగం విశేషంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో పనిచేసిన జర్నలిస్టులు తమ లక్ష్యసాధనలో సఫలీకృతులయ్యారని అన్నారు. సమాజసేవలో జర్నలిస్టుగా తాను నిజమైన సంతృప్తిని పొందానని ఆయన అన్నారు. సమాజంలో వృత్తినే దైవంగా భావించి సంవత్సరాల తరబడి పత్రికా రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. జర్నలిజం ఒక మహాసముద్రమని, ఈ రంగంలో ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవలసినది వుంటూనే వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో మీడియా రంగం ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి వుండాలని, జర్నలిస్టులకు ఎంతో మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

# 8 వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన





ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో మార్పు ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని భావించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రగతి కోసం సీఎం రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు బోడా శ్రావణ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు" ఆదేశాలతో గురువారం 8వ డివిజన్ వై.ఎస్.ఆర్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులు దేవర్ల లక్ష్మి , రాగం ముత్తమ్మ , మేడా కళ్యాణి వారి ఖాళీ స్థలంలో నాన్స్ ప్రకారం ముగ్గు పోయించడంతో పాటు శంకుస్థాపన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడ శ్రావణ్ కుమార్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డుల ద్వారా విన్నపం

### ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి సునీల్ రెడ్డి



మంథని, ఆగస్టు -21 (నేటిశుభోదయ): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం దాటిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే లేకుండా పరిపాలన కొనసాగించిందని వారు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల డిమాండ్లన్నీ నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. కానీ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఎన్ని సార్లు గోడు వెళ్ళబోసుకున్న పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి గురువారం పోస్టు కార్డుల ద్వారా వివరించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు గుర్రం దేవేందర్, దేవర్ల విజయకుమార్, ఎండి సర్వర్, కొరవేని రమేష్, కాజీపేట సాంబయ్య, జాడి జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో

# రూ.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### 120 మంది లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ హాజరై కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఇతర నేతలతో కలిసి వివిధ నియోజకవర్గాల చెందిన 120 మందికి రూ.43 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లాడుతూ ఎంపీ ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా చెక్కులు మంజూరు చేయించి ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారంతా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ



ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ రఘునాధపాలెం మండలాధ్యక్షులు భూక్య బాలాజీ, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య, షేక్.మజీద్, గౌస్, ఉమర్, కాంపాటి వెంకన్న, మేడ వెంకట్రావు, ఏనుగు మహేష్, ఎయిర్టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో

# పిజి పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీలో ఐదవ రోజుజరుగుతున్న ఎం.ఏ/ఎం. కాం/ఎం. ఎస్సీ / ఎంబీఏ/ ఎల్.ఎల్.బి /ఇంటగ్రేటెడ్ పీజీ కోర్సుల రెండవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలను ఈ రోజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి ఆకస్మిక తనిఖీ చేసి పరీక్ష నిర్వాహణ ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రవీణ్ మామిడాల,వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మణ్ చక్రవర్తి,అడిషనల్ కంట్రోలర్ బి.సాయిలు డైరెక్టర్ (పి ఆర్ ఓ) డా.పున్నయ్య తదితరులున్నారు. ఉదయం జరిగిన పరీక్షకు 1867మంది విద్యార్థులకు గాను 1787 మంది విద్యార్థులు హాజరైనారు 80 మంది విద్యార్థులు గైరాజరైనారు.మధ్యాహ్నం జరిగిన బి.ఎడ్/ బి.పి.ఎడ్ పరీక్షకు 1359 మంది విద్యార్థులకు గాను 1327 మంది విద్యార్థులు హాజరైనారని 32 మంది విద్యార్థులు గైరాజ రైనారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.



# పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### నిరుపేద పిల్లలకు విద్యావంతులు చేయడమే నా లక్ష్యం

### ఉన్నవాడితో సమానంగా పేద పిల్లలు చదువులలో ఉన్నతంగా ఎదగాలి



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ : తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాకరవాయి, బచ్చోడు, పైనంపల్లి, సుబ్లేడ్, బీరోలు,



జల్లేపల్లి , కొక్కిరేణి , తిరుమలాయపాలెం, తెట్టెలపాడు, పిండిప్రోలు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 91 సైకిల్ ను నిరుపేద పిల్లలకు ఉచిత సైకిల్లో పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా ఉండేందుకు మా పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లల ఉన్నత చదువులకు సుదూర ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం లేక నడిచి వచ్చే పిల్లల సౌకర్యార్థం మా సొంత పి ఎస్ ఆర్ ట్రస్ట్ నుండి పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. పేద పిల్లల ఔన్నత్యాన్ని పెంపొందించి అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో నిలపటమే ఇందిరమ్మ ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఏ ఒక్కరు కూడా చదువుల విషయంలో వెనకడుగు వేయకుండా చదువుకోవాలని విద్యాపరంగా ప్రభుత్వం నుండి కావలసిన మౌలిక సదుపాయాలు అన్నింటిని ప్రభుత్వం



ఏర్పరుస్తుందని పేదరిక అనే భేదం లేకుండా విద్యను అభ్యసించాలని కోరారు . అదేవిధంగా జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పిల్లలకు మెరుగైన విద్యను అందించి పిల్లలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చదువు చెప్పాలని దేనితోపాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని గ్రామంలోని కుటుంబాలలో ఉన్న పిల్లలని ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్ళించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రైవేటు పాఠశాలలలో పిల్లలు చేరకుండా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు . ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను ఇంకా ఘనంగా పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ఎంఈఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎం బి ఎం జ్యోతి విజయ్ కుమారి, ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్, టీ తులసి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుజాత, సిఆర్పి పప్పుల స్పందన, వి వేణు, పి లలిత, టి సునీత, వలి, ఉమారాణి, లక్ష్మణ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు ఉప్పునూతల నాగేశ్వరరావు, జడల నగేష్ , మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కుప్పల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్, దూదిమెట్ల వెంకట్, లంజపల్లి శ్రీనివాస్, వెన్నం సుధాకర్ రెడ్డి, తాటికొండ కిరణ్, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్ సైపుద్దీన్, చామకూరి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, రావూరి యాకుబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

### అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు 21(నేటి శుభోదయ): ఆర్మూర్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రదేశంలో చెరువు వద్ద వినాయక ప్రతిమల నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ప్రధాన రహదారి నుండి చెరువు వరకు గల రోడ్డును,విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశంలోని వసతులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు.అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు.నిమజ్జన ప్రదేశంలోని హెచ్.టీ లైన్ విద్యుత్ స్తంభాలను తొలగించి,సురక్షిత ప్రాంతంలో అమర్చాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్,నీటిలో మునిగి గల్లంతు కావడం,రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పోలీస్,మున్సిపల్,ఆర్ అండ్ బీ,ట్రాన్స్కో,పంచాయతీరాజ్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య,ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రాజు,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



# వైరా సాయిబాబా మందిరంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం సాయి నగర్ లో శ్రావణమాసం పురస్కరించుకుని గురువారం సాయి మందిరంలో మహిళలకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు కావలసిన పూజ సామాగ్రిని శిరిడి సాయి మందిర కమిటీ సభ్యులు అందించారు సామూహిక కుంకుమ పూజ లను శ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ మహిళలచే అత్యంత భక్తిశ్రద్ధలతో పూజ లు నిర్వహించారు. 200 మంది మహిళ భక్తులు ఈ సామూహిక కుంకుమ పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను మందిర కమిటీ సభ్యులు పర్యవేక్షించి వారికి కావలసిన సామాగ్రిని సమకూర్చారు కుంకుమ పూజల అనంతరం వచ్చిన మహిళలకు ప్రసాదములు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో కుంకుమ పూజలు నిర్వహిస్తూ దసరా నవరాత్రి ఉత్సవాలు కార్తీక మాసపూజలు నిర్వహిస్తూ ఉన్నామని తెలిపారు.



# 23న జాబ్ మేళా నిర్వహణ : జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

### ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 25, భారత్ హ్యుందాయ్ లో 22 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 23న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. భారత్ హ్యుందాయ్ ఖమ్మం, సత్తుపల్లి, మధిర లో సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ/ఎంబిఏ, 2 వీలర్ వాహనం లైసెన్స్ అర్హత గల 24 నుండి 32 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 18 వేలు ఉంటుందని తెలిపారు. మొత్తం దాదాపు 47 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జులై నెలలో 1708 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు పోలీస్ కమిషనర్ వెల్లడి

### న్యాయ స్థానంలో 966 మంది నేరాన్ని ఒప్పుకొనగా

### 77 మందికి జైలు శిక్ష విధించడం జరిగింది



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధులలో గత జులై నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు దాదాపు 1708 నమోదు కావడం జరిగిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్, తెలియజేయడం జరిగింది.ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1708 లో 966 మంది నిందితులపై అభియోగాలు మోపుతూ చార్జీ షీట్ లు న్యాయస్థానాలలో వేయగా 966 మంది కేసులలో నిందితులు నేరాన్ని ఒప్పుకొనగా,ఇందు లో (77) కేసులలో జైలు శిక్షలు విధించగా,మిగతా కేసులలో జరిమానాలు విధించిన తర్వాత అట్టి వాహనము నడిపిన డ్రైవర్,రైడర్ యొక్క డ్రైవింగ్ లైసెన్సు సస్పెండ్ చేయమని ఆర్.టి.ఎ అధికారులను కోరగా గత జులై నెలలో మొత్తం (62) డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేయనైనది.కావున వాహనాదారులకు నిజామాబాద్ పోలీస్ వారు విజ్ఞాప్తి చేయునది ఏమనగా,ఎవ్వరైనా మద్యం సేవించిన తర్వాత మీరు వాహనాలను నడపరాదని,వాహనాలను ఎవరికి ఇవ్వరాదని తెలిజేయుచున్నాము.

# శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రావణ పట్టుచీర అలంకరణ సామాగ్రి అందించిన వాసవి క్లబ్ వైభవం ప్రతినిధులు



వైరా, నేటి శుభోదయ ::: మహాలక్ష్మి అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరిపై చూపాలని అమ్మవారి యొక్క కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరికి కలగాలని వాసవి క్లబ్ వైభవం వైరా జిల్లా ప్రతినిధులు పెనుగొండ ఉపేంద్రరావు, గ్రంధి ప్రవీణ్ తెలియజేశారు. మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద వాసవి క్లబ్ వైభవం వైరా అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పట్టు చీర, సారె ,అలంకరణ సామగ్రి తదితర వస్తువులను దేవాలయ పురోహితులు రాజశేఖర్ శర్మ అందజేస్తూ వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ వైభవం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు, తాడికొండ రాము, కొణతం రాజారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొని అమ్మవారు ఆశీర్వచనాలు పొందారు.



# జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



అనంతపురం ఆగస్టు 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : నగరంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 22 జరిగే జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కమిటీ, మండల కమిటీల బలోపేతానికి ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై, జర్నలిస్టుల హక్కుల సాధనకు చేపట్టాల్సిన పోరాటాలపై చర్చించనున్నారు. జర్నలిస్టులకు కనీస గౌరవ వేతనం, సీనియర్ పాత్రికేయులకు పింఛన్ మంజూరు, అర్హులైన జర్నలిస్టులకు నిబంధనలు లేకుండా అక్రిడేషన్ మంజూరు, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ మహాసభల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ డిమాండ్ లను పరిష్కరించుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలం నుండి జాప్ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లపై పలు పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ జిల్లా మహాసభలకు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలోని జర్నలిస్టు మిత్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు..



# వైయస్ ప్రభుత్వంలో... నిలిచిపోయిన.. ఇళ్లను పూర్తి చేస్తాం కేఎల్ఆర్

**ప్రజాపాలనలో అర్హులకు అన్యాయం జరగదు: కెఎల్ఆర్**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కిచ్చెన్న మాటమంతీ**

**సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తలెత్తిన సమస్యలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి వివరించారు. కందుకూరు మండలం నుంచి పలువురు మహిళా లబ్ధిదారులు.. మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ లబ్ధిదారులు, అర్హులైన పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాల్లో ప్రజాప్రభుత్వంలో ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. గత వైఎస్ ప్రభుత్వంలో కట్టుకుని మధ్యలో ఆగిపోయిన ఇండ్లు, టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఆగిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను కిచ్చెన్న కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇళ్లకు నోచుకోలేదని వాపోయారు. ఆగిన బిల్లులను వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కేఎల్ఆర్ హామీ ఇచ్చినట్లు ఇందిరమ్మ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో గోల్ హనుమాన్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): నిజామాబాద్ పట్టణ కేంద్రంలోనీ గోల్ హనుమాన్ దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్ అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.గోల్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా బండారి నరేందర్,డైరెక్టర్లుగా తోడుపునూరి రామ్మోహన్,గుండ సుధీర్,కరిపె లింగం,క్యాసారం విజయకుమార్,ఉప్పరి స్వప్న,గంట జ్యోతి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ గోల్ హనుమాన్ ఆలయం చాలా పురాతన మైనది,మహిమలు గల దేవాలయం అని నాకు ఆలయల అభివృద్ధి చేసే అవకాశం కల్పించినరు ఆంజనేయ స్వామివార్లు అని అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని హనుమంతుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని,ఆలయం దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్,నూడా చైర్మన్ కేశ వేణు,గడుగు గంగాధర్,నరాల రత్నాకర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో న్యాయ శాస్త్ర పాత్ర ప్రతిష్టాత్మకమైనది

**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీ లో శాస్త్ర విద్యార్థుల చివరి సంవత్సరంలో ప్రత్యక్ష అనుభవం కోసం న్యాయ కళాశాలలో ఈరోజు మూట్ కోర్ట్ నిర్వహించినారు.ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రో.ఎం.యాదగిరి సందర్శించి మాట్లాడుతూ శాస్త్ర విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు.సమాజ నిర్మాణంలో న్యాయ శాస్త్రం పాత్ర ప్రతిష్టాత్మకమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి నిజామాబాద్ న్యాయవాది జై వెంకటేశ్వర్లు న్యాయమూర్తిగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో 103 అధికరణ ఎకనామికల్లి వీకర్ సెక్షన్స్ రిజర్వేషన్స్ అంశం పై అవగాహనకల్పించినారు.అనంతరం జరిగిన వాద ప్రతివాదనలలో సగం మంది విద్యార్థులు రిజర్వేషన్స్ అనుకూలంగా,సగం మంది విద్యార్థులు ప్రతికూలంగా వాదించుకున్నారు.అనంతరం న్యాయమూర్తి భారతదేశంలో ఎకనామికల్లి వీకర్ సెక్షన్ కు రిజర్వేషన్ అనివార్యంగా కొనసాగించాలని తీర్మానించినారు.ఈ మూట్ కోర్టు నిర్వహణ కార్యక్రమంలో డాక్టర్ బి.స్రవంతి,బిఓఎస్,డాక్టర్ ఎం.నాగజ్యోతి,లా ఫ్యాకల్టీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు

**- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలి**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి**

**తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాలల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యం లో సైకిల్ లను అందజేసిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: రూ 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



అన్నారు. మంత్రి పొంగులేటి గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గడిచిన 19 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గంలో 497 కోట్ల రూపాయలు విద్యా రంగంలో ఇన్ ఫ్రా అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, తిరుమలాయపాలెంలో ఐటిఐ కేంద్రం, హాస్టల్, కూసుమంచి జూనియర్ కళాశాల మంజూరు చేసామని, పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు



మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని,





ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. 8వ తరగతి నుంచి డ్రాప్ ఔట్స్ పెరుగుతాయని శాస్త్రీయంగా తెలిసిందని, ప్రయాణ భారం దృష్ట్యా బాలికలు చదువుకు దూరం కావద్దని భావించిన మంత్రి 8వ తరగతి చదివే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని, సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ విద్యార్థుల సంఖ్యను 250 కు పెంచేలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దస్తులు, వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్



పంపిణీ చేశామని అన్నారు. విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు పంపిణీ పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్



వాడటం ద్వారా విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిచెన్ షెడ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల



ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. నేలకొండపల్లి మండలానికి చెందిన 25 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,పాఠశాలవిద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరాడుతుంది

**సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ జి. నాగయ్య**

మంథని, ఆగష్టు -21(నేటి శుభోదయ): మంథని మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాలలో గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల బృందం పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. రెడ్డి చెరువు ప్రభుత్వ



భూములను పరిశీలించి అక్కడనుండి కాకర్లపల్లి దళితులతో గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి గ్రామంలో సభ నిర్వహించడం జరిగింది. ప్రజలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సిపిఎం బృందానికి అందజేయడం జరిగింది. అనంతరం మంథని కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయాన్ని కామ్రేడ్ నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ




సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య మాట్లాడుతూ....రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను భూమిలేని కాకర్లపల్లి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సూరయ్య పల్లి గ్రామంలో 40 మంది ముదిరాజు కుటుంబాలు ఉంటున్నాయని వీరి ప్రధాన వృత్తి చేపల పట్టడం కానీ వీరికి సొసైటీ చెరువు లేకపోవడం విచారకరమని అన్నారు ప్రధాన వృత్తి లేకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. గత్యంతరం లేక వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వీరు చేపలు పట్టుకోవడానికి చెరువును చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ముదిరాజులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలా సమస్యలను ప్రజలు సిపిఎం బృందానికి మొరపెట్టుకున్నారని కొత్త పింఛన్లు ఇవ్వాలని పింఛన్లను పెంచాలని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గ్యాస్ బిల్లులు అందించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం విడుదల చేయాలని ఇంకా గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్య వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, బాబు రవి,నక్క శేఖర్,వివేక్, రాజయ్య,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రెడ్డి స్వగ్రామం మాలగూడ ఆకుల మైలారం గ్రామస్తులతో కేఎల్ఆర్

**సామాజిక సంఘ సంస్కర్త సుదర్శన్ రెడ్డి**

**భారత రెండో అత్యున్నత పదవికి కాంగ్రెస్ న్యాయం**

**మహేశ్వరం నియోజకవర్గం ఆకులమైలారం గ్రామస్తులతో కె ఎల్ ఆర్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మాలగూడ ఆకుల మైలారం గ్రామస్తులతో కేఎల్ఆర్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాత్రమే కాకుండా... సంఘ సంస్కర్త, దేశానికి సేవ చేసే సామాజికవేత్తగా... సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్. బి. సుదర్శన్ రెడ్డి ని చూడాలని అన్ని పార్టీలకు కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి - విజ్ఞప్తి చేశారు.ఇవాళ యూపీఏ అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేశారు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి పుట్టిన స్వగ్రామం ఆకులమైలారంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. భారత రెండో అత్యున్నత ఉపరాష్ట్రపతి పదవికి ఆకులమైలారం గ్రామం నుంచి రైతుబిడ్డ నామినేషన్ దాఖలు చేయటం ఈ ప్రాంత అదృష్టమన్నారు లక్ష్మారెడ్డి. తెలుగు రాష్ట్రాల ఎంపీలు తప్పకుండా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆకులమైలారం గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆచార్య పోలీస్ అకాడమీ ఘనవిజయం



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ఆచార్య పోలీస్ స్టేషన్ అకాండమీ పోలీస్ స్టేషన్ అరండల్ పేట నాలుగవ లైన్ వారుతాజాగా వెలువడిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో ఆచార్య పోలీస్ అకాడమీ విద్యార్థులు విశేష విజయాన్ని సాధించారు. ఈ అకాడమీ మొదటి బ్యాచ్‌లో 60 మంది విద్యార్థులు శిక్షణ పొందగా, వారిలో 20 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలలో ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా అకాడమీ తరఫున ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విజయాన్ని సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన అకాడమీ డైరెక్టర్, భవిష్యత్తులో మరింతమంది విద్యార్థులను పోలీస్ శాఖలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆచార్య పోలీస్ అకాడమీ పోలీస్ ఉద్యోగాల కోసం విశ్వసనీయ మార్గదర్శి. తెలిపారు.



# వసతి గృహాలను తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ రాహుల్







ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడదలమని మనసులో ఒక గోల్ ఎంచుకుంటారో దానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచి ప్రతిరోజు సాధన చేసేలా సంబంధిత వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సత్తుపల్లి లోని గిరిజన సంక్షేమ బాలుర, బాలికల పి ఎం హెచ్ వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాల లోని డార్మెటరీ, వంట గదులు, సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ లు మరియు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా వేడిగా వండిన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, ఇటీవల భద్రాచలం గురుకులం, కల్లూరు ఆశ్రమ పాఠశాలలో ఆహారం సరిగా లేనందున పిల్లలు అస్వస్థకు గురైన విషయాన్ని సంబంధిత వార్డెన్ లో దృష్టిలో పెట్టుకొని, జీసిసి ద్వారా సరఫరా చేసే నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో చెక్ చేసుకున్న తర్వాతనే తీసుకోవాలని, డేట్ అయిపోయిన ఆహార సామాగ్రి ఏమైనా ఉంటే వెంటనే తీసివేయాలని అన్నారు. స్టోర్ రూమ్ లో నాసిరకం సరుకులు కొన్ని ఉండడంతో స్టోర్ లో ఉన్న సరుకుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు. కూరగాయలు వారానికి సరిపడా కాకుండా రెండు మూడు రోజులకు ఒకసారి తాజా కూరగాయలను మాత్రమే తీసుకొని రావాలని, ప్రతిరోజు అందించే పండ్లు వివిధ రకాలు ఉన్నవి తీసుకొని విద్యార్థులకు అందించాలని, వంట చేసే సిబ్బంది శుభ్రతను పాటించాలని, ప్రతిరోజు వంటగది మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు చదివే సబ్జెక్టులతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదివి పరీక్షలు బాగా రాసేలా చూడాలని అన్నారు. పరిసరాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, వసతి గృహాలకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేయించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ పోటీ ప్రపంచంలో సమస్యలను అధిగమించి జీవితంలో మీరు స్థిరపడదలచిన ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని దానికి తగినట్టు చదువులో ముందుండాలని, మీరు డాక్టర్లు కావాలన్నా, ఇంజనీర్లు కావాలన్నా, కలెక్టర్లు కావాలన్నా, ఇతర రంగాల్లో ఉద్యోగాలు సంపాదించి ముందుకు పోవాలంటే తప్పనిసరిగా పోటి పరీక్షలకు సంబంధించిన కాంపిటేటివ్‌పరీక్షలకుపూర్తిస్థాయిలో విజ్ఞానం పెంపొందించుకోవడానికి దానికి సంబంధించిన పుస్తకాలు ప్రతి రోజూ ఒక గంట పాటు సాధన చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లు రాములు, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

**- ఐటిడిఏ పిఓ రాహుల్**






ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం కల్లూరు డివిజన్లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల కూరగాయలు భద్రపరిచే స్టోర్ రూమ్ మరియు స్టాక్ రూమ్ విద్యార్థినిలకు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల యొక్క పరిశుభ్రత స్టేట్ లెవెల్ లో మార్క్‌పోయిందని, విద్యార్థినిలకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు కంప్లైంట్ లు వస్తున్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని, మెనూ ప్రకారము పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు వండిన ఆహారము ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. పిల్లలకు వంట చేయడానికి అందించే ఆహార సామాగ్రి పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వంట చేసే సిబ్బందికి అందజేయాలని, వంట చేసే సిబ్బంది వంట పాత్రలను ఒకటికి రెండుసార్లు కడిగి పూర్తి స్థాయిలో శుభ్రమైన తర్వాతనే వంట చేయాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాల పరిసరాలలో రాత్రిపూట విష పూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున పిల్లల ఎవరు బయటికి రాకుండా చూడాలని అన్నారు. హెచ్ఎం ఉపాధ్యాయులు అందరూ స్థానికంగా ఉండాలని, ఏఎన్ఎం ప్రతిరోజు విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, హెచ్ఎం శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు.....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





మంథని/పెద్దపల్లి, ఆగస్టు- 21 (నేటి శుభోదయ) : భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలని అన్నారు. అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి మునిగిన గ్రామాల్లో నిత్యవసర సరుకులు!

# టార్పా ళ్ళు!తక్షణమే అందించాలి!...

**వరద ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్న ఎం.పీ.పీ, కారం లక్ష్మి...**

**ఎం.పీ.టి.సి, పూనెం ప్రదీప్ కుమార్... - సి.పి.ఎం.పార్టీ బృందం**





వి.ఆర్.పురం, ఆగస్టు 21(నేటి శుభోదయ ప్రతినిధి) నీటి మునిగిన గ్రామాల్లో ప్రజలకు నిత్యావసర సరుకులు, టార్పాళ్లు,అందించాలని ఏం.పి.పి,కారం లక్ష్మీ, చిన్నమట్టపల్లి, ఏం.పి.టి.సి, పూనం ప్రదీప్ కుమార్,అధికారులను ప్రజాప్రతి నిధులను కోరారు. గురువారం వరరామచంద్రా పురంలోని, చిన్నమట్టపల్లి,పంచాయతీ చింత రేగుపల్లి,గ్రామం శ్రీరామగిరి పంచాయతీ పరిధిలో గ్రామాలు పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి గోదావరి వరదలువచ్చి నాలుగురోజులు కావస్తున్నా, ఇప్పటి వరకు కనీసం ప్రజలకి నిత్యవసర సరుకులు పంపిణీ చేయలేదని,ఇది అధికారులకు న్యాయంగా ఉందాని వారు ప్రశ్నించారు. అధికారులు కోటా బియ్యం ఇచ్చారు తప్ప ప్రత్యేకంగా వరద బియ్యం కూడా పంపిణీ చేయలేదని విమర్శలు చేశారు. ప్రజలకు పనులులేక కాళీగా ఇంటికే పరిమితమై ఉంటున్నారని,చుట్టూ వరదలు,వాగులు పొంగి పొర్లుతున్నాయని,కనీసం అధికారులకు ఈ విషయం తెలియక పోవడం విడ్డూరంగా ఉందని వారు ఆరోపించారు. తక్షణమే హార్దిక సాయాన్ని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరదలో మునిగి ఉన్న ఇల్లులు పరిశీలించి ఇంటికి నష్టం పరిహారం కూడా అందించాలని కోరారు. రీహాబిటేషన్స్ సెంటర్ కి తరలి వెళ్లినటువంటి వారికి టార్ఫ్లిన్ లు పంపిణీ చేయాలచేసి ఆదుకోవాలని వారు కోరారు. వారం రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు, వరదలకు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం అధికారులకు చీమకుట్టినట్లుగా లేదని వారు విమర్శించారు. ఈ పర్యటనలో కార్యక్రమంలో రెవిన్యూ శాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, సి.పి.ఎం, పార్టీ నాయకులు సోయం చిన్న బాబు, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, పొడిపొడియం శ్రీరామ్మూర్తి, సోడే మల్లయ్య, పండా వెంకటేష్, గొర్రె వెంకటేష్, జబ్బార్, గుడిపూడి లక్ష్మణ్, కమ్మ చిచ్చు సత్తిబాబు, కాంతారావు,వరదనాధితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ నగర పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ గా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేతుల మీదుగా.. ఆలయ కమిటీ అధ్యక్షునిగా కళ్లెం నరేష్ గౌడ్,ని ఆలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమిటీ మెంబర్స్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

**దిసీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): నిజామాబాద్ నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి,ప్రజలను అనారోగ్యాలతోటి కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నగరంలోని మెజారిటీ డివిజన్ లలో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి పారిశుధ్యం పడకేసిందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ జరగడం లేదన్నారు.డెంగ్యూ,మలేరియా ఇలాంటి విష జ్వరాల కేసులు పెరుగుతున్నాయన్నారు. కుక్కలు,కోతుల సమస్య నగరవాసులను తరచూ ప్రమాదాలకు గురిచేస్తుందన్నారు.డ్రైనేజీ పైప్ లైన్,తాగునీటి పైప్ లైన్ లు లీకేజీలకు గురై తాగునీరు కలుషితమవుతుందన్నారు.ఈ కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.ఇప్పటికైనా పారిశుధ్యం మౌలిక సౌకర్యాల కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి,వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులు,డెంగ్యూ,మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలన్నారు.నగరంలోని 60 డివిజన్లలో దోమల మందు ఫాగింగ్,పిచికారి రెగ్యులర్ గా చేయించాలన్నారు.సరిపడా యంత్రాలను,సామాగ్రిని అందివ్వాలని డిమాండ్ చేశారు.నగర శివారు,లోతట్టు ప్రాంతాల్లో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ,డ్రైనేజీ,రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. నగరవాసుల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతున్న కోతులు,కుక్కల సమస్యను పరిష్కరించాలన్నారు.పైప్ లైన్ ల లీకేజీలను అరికట్టి,నగరవాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి,పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గణేష్ పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా పార్టీ నగర నాయకులు విటల్, టియుసిఐ జిల్లా నాయకులు గంగాధర్,కిరణ్,నాయకులు అమూల్య,సాయిలు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు రంగారెడ్డి.**

**10 కోట్ల 27 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 21:: గురువారం యాచారం మండలంలోని కురుమిద్ద, తాటిపర్తి, గ్రామాలకు పలు అభివృద్ధి కార్యక్రమాల రిత్య ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ముఖ్యంగా ఈ రెండు గ్రామాల్లో దాదాపుగా 10 కోట్ల 27 లక్షల రూపాయలు మంజూరు చేసే, తాటిపర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం బీసీ భవనము సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ లాంటి పలు డెవలప్మెంట్ కార్యక్రమాలు తాడిపత్రిలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గురుమిద్ద గ్రామంలో కూడా సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. యాచారం మండలంలో ప్రతి గ్రామంనికి ప్రభుత్వం తరఫునుంచి వచ్చే,పథకాలు అన్నిటిని ప్రజలకు అందే,విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈ ఆచారి మండల అధ్యక్షులు మస్కు నరసింహ, రాచర్ల వెంకటేశ్వర్లు, యాచారం సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, తాటిపర్తి మాజీ సర్పంచ్ దోస రమేష్, కొరిమిద్ద గ్రామా మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దకల్వలోని ప్రభుత్వ బీసి వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**




మంథని/పెద్దపల్లి, ఆగస్టు- 21 (నేటి శుభోదయ) : హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్ద కల్వలోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహర పదార్దాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపు పరిశీలన

**జిల్లా కలెక్టర్ కి సమస్యలు వివరిస్తున్న ఏం.పి.పి.కారం లక్ష్మీ**




వి.ఆర్.పురం, ఆగస్టు 21(నేటి శుభోదయ ప్రతినిధి): వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, గురువారం,పర్యటించారు. ఈ సందర్భంగా ఏం.పి.పి,కారం లక్ష్మీ, మెడికల్ క్యాంపుని పరిశీలన చేశారు. రోగులకు చికిత్సలు చేయాలనిఅవసరమైతేకంట్రోల్ రూం సంప్రదించాలని సూచించారు. సీరియస్ కేసులు ఉంటే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,కోతులగుట్ట వెంటనే రిఫర్ చేయాలని సూచించారు. ఇక్కడ వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్వాసితులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులు,సమస్యలు కలెక్టర్ దినేష్ కుమార్,దృష్టికి తీసుకు వెళ్లారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేక పడుతున్న బాధలు వివరించారు.వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని,టార్పాళ్ళు ఇవ్వాలని, కోరారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సరస్వతి, ఎస్సై సంతోష్ కుమార్, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం

**ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, ఆగస్టు -21(నేటి శుభోదయ): భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూభారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారం ఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్, భూ విస్తీర్ణ సవరణ , పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్, పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ, పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సేషన్, నాలా, కోర్ట్ కేసు పిపిబి, నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కరించాలని

# సిపిఎం పార్టీ మేమోరాండం

**సిపిఎం పార్టీ జిల్లా సభ్యుడు పి అంజయ్య,**

**నిషేధిత జాబితాలో నుంచి ఈ భూములను తొలగించాలి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి 21: బుధవారం కురిమిద్ద గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల రిత్యా ఎమ్మెల్యేకి మెమొరాండం సందర్బంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ,ఫార్మ సిటికి 4 గ్రామాల 800 పట్టా రైతుల భూమి వారి అంగీకారం లేకుండా,2500 ఎకరాల భూమి తీసుకొని,నిషేధిత జాబితాలో పెట్టి రైతులను,ముప్పు తిప్పల పెడ్తు న్న పరిస్థితి వుంది. ఎన్నికల ముందు నిషేధిత జాబితా నుండి తీసి వేస్తామని అధికారంలోకి వచ్చి రైతులను పట్టించుకునే వారే లేరు,వెంటనే నిషేధిత జాబితా నుండి తీసివేసి రైతుల పేర్లు ఆన్లైన్ లో నమోదు చేసి ప్రభుత్వం నుండి వచ్చే అన్నిరకాల సహాయ సహకారం అందించాలని కోరారు. సింగారం,నందివనపర్తి,తాటిపర్తి కుర్మి ద్ద గ్రామాల రక్షిత కవులు దారులు,సర్వే నంబర్ 148 నుండి వరుసగా,243,వరకు1400 వందల ఎకరాల భూమి,స్వాతంత్రం రాకముందు నుండి దున్నతు అభివృద్ధి చేసి భవులు తవ్వి బోర్లు వేసి,అభివృద్ధి చేసి జీవనం గడుపుతున్నారు.రక్షిత కౌలు దారి చట్ట ప్రకారం,రైతులకు 37ఏ టేనేంటూ సర్టిపికట్ ఇచ్చి 38ఈ ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసి ఒంకరేశ్వరా దేవాలయం పేర రాసి రైతులను మోసం చేసినారు. పహాణిలాల్లో 2017 వరకు రైతుల పేర్లు వున్నవి కాబట్టి అట్టి భూములు దేవాలయం పేరుతో కాజేయాలనీ ప్రభుత్వం,ప్రయత్నం చేస్తుంది, కావున అవి రైతుల భూములు కాబట్టి రైతులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలి. గ్రామంలో సర్వే నంబర్ 2లో 3 ఎకరాల ప్రభుత్వ భూమి, గ్రామానికి అనుకోని వుంది పక్క రైతు అట్టి భూమిని ఆక్రమించుకున్నాడు,ఈ భూమి ఇండ్ల స్థలాలు లేనివారికీ స్థలాలు ఇవ్వాలని 2006-07లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరిగింది,అప్పటి హోమ్ మినిస్టర్ సబితా ఇంద్రారెడ్డి గ్యారు కొంతమందికి సర్టిపికట్స్ ఇచ్చి చేతులు దులువుకుని స్థలం చూపలేదు,అప్పటి అధికారులు రైతుకు సహకరించి కోర్టులో స్టే తెచ్చుకున్నాడు . భూమి ప్రభుత్వ భూమని కోర్టు కూడా తేల్చింది. కాబట్టి ప్రభుత్వం అధికారులు పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇవ్వాలని. గ్రామం అనుసరించి రోడ్ పక్కనే వైకుంఠ దామంవుంది,అక్కడే డెడ్ బాడీలు దహనం చేస్తున్నారు,దానికి ప్రహరి గోడ లేక పోవడం వలన విద్యార్థులు,మహిళ్ళులు, బయపడ్తున్నారు.కాబట్టి వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని,మేమొ రండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మడ్డి సురేష్ ,గోవర్ధన్, సంజీవ,చెన్నయ్య,కుమార్,ఏ అంజయ్య, మల్లేష్,ఎన్ ,చెన్నయ్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల అవగాహనా కలిగివుండాలి....




గోకవరం **(నేటి శుభోదయ):** గోకవరం మండలం జి కొత్తపల్లి గ్రామములో గురువారం ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆదర్శ ఫార్మసీ కాళాశాలలో పి హెచ్ సి వైద్యాధికారణి నిఖిత మాట్లాడుతూ సమాజ ప్రగతికి అవరోధంగా నిలిచిన క్షయ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. టీబీ అంతానికి అందరూ భాగస్వామ్యం అవుదామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్టీఎస్ శ్రీనివాస్, సి హెచ్ ఓ శ్రావ్య లు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఆర్థిక స్థోమత కలిగిన వారు నిక్షయ్ మిత్ర గా చేరి టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని పోషకాహారం అందించి చేయూత అందించాలని కోరారు. దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికీ అవగాహన కల్పించి పరీక్షలు చేయించు కోనే విధంగావిద్యార్థులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో 108 మందిని పరీక్షించి వారిలో 31 మంది నుంచి కళ్ళే పరీక్షకు సాంపిల్స్ సేకరించారు. అనంతరం అందరూ ప్రతిజ్ఞ చేసారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీను, సి హెచ్ ఓ వినోళ్య, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశాలు విజయ లక్ష్మి, ఈశ్వరి, సుశీల, అరుణ, నరసింహ లు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీ టిడిపి శ్రేణులు



కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 21 నేటి శుభోదయ: జగ్గంపేట లో స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీ టిడిపి శ్రేణులు మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జీను మణి బాబు మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వంగా కలిశామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి మీరందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిసి 1996లో పేదలకు జ్యోతుల నెహ్రూ కాలనీ ఏర్పాటుచేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని తరువాత కాలనీకి మళ్ళీ ఆయనే సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు కల్పించాలని గుర్తు చేసుకున్నారు. జీను మణి బాబు గారి సహకారంతో కాల్ నేను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిశెట్టి కొండబాబు,అప్పికొండ నాగేశ్వరరావు, బురా తాతాజీ, గోళ్ళ చిట్టిబాబు, దేవరకొండ రమణ, బల్ల అప్పారావు, లోడగల రాంబాబు, చల్లా నాగేశ్వరరావు, ఏపూరి చిలకమ్మా, గోళ్ళ వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులారా... స్వచ్ఛగ్రామ సాధనకోసం తల్లిదండ్రులను చైతన్య పరచండి

పాటంశెట్టి సూర్యచంద్ర - ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగష్టు 21 (నేటి శుభోదయ): స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ గ్రామం సాధన కోసం ప్రతి ఇంటి వద్ద తడిచెత్త, పొడిచెత్తలను వేరు చేసి మన వీధిలోకి వచ్చే పంచాయతీ రిక్షాలకు,ట్రాక్టర్లకు అందించే విధంగా తమ కుటుంబ సభ్యులందరినీ విద్యార్థులు చైతన్య పరచాలని కిర్లంపూడి మండలం తామరాడ హైస్కూల్ సమావేశంలో పాటంశెట్టి సూర్యచంద్ర విద్యార్థులందరినీ కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, పరిసరాలు పరిశుభ్రత పాటించకపోతే తీవ్ర అనారోగ్యాలతో ఆర్థికంగా వెనకపడతామని సూర్యచంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ గ్రామ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి పరీక్షలోనూ దశల వారిగా అభివృద్ధి సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు,చిన్న మార్పుతోనే పెద్ద విజయాలు సాధ్యమని విద్యార్థులను పాటంశెట్టి సూర్యచంద్ర చైతన్యపరిచారు

## ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): గురువారం డొంకేశ్వర్ మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. లబ్ధిదారులు అయినా సొంటకి శోభ ఇంటి నిర్మాణానికి ముగ్గు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డొంకేశ్వర్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టిస్తే బీజేపీ వాళ్ళు ఇల్లు కట్టుకోవడానికి మేము మా వంతు కూడా డబ్బులు ఇస్తున్నాం అనడం సిగ్గు చేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇల్లు లేని వారికీ ఇల్లు నిర్మించుకోవడానికి విడతల వారీగా డబ్బులు ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గుద్దేటి హరిదాస్,గ్రామ కార్యదర్శి శేఖర్ గౌడ్,డొంకేశ్వర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలక పదవుల్లో ఉండి సొంత ఊరికి రోడ్డు వేయించుకొని నరసింహ నువ్వు నన్ను విమర్శించటం తగునా...

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

రాజుపాలెం, రామవరం రోడ్డుకి గ్రాంట్ తెచ్చింది మాజీ మంత్రి నరసింహం, కానీ రోడ్డు పూర్తి చెయ్యలేకపోయాడు... ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా.. నువ్వు ధర్నా చేసావని కాదు ప్రజలకు అవసరమైన ఆ రోడ్డును నేను పూర్తి చేస్తాను...ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 21 నేటి శుభోదయ: రాజుపాలెం, రామవరం రోడ్డు వేయించాలని బుధవారం మాజీ మంత్రి, మాజీ ఎంపీ తోట నరసింహం నిరసన తెలియజేయడంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి నరసింహం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ రోడ్డును పూర్తి చేయలేదని చాలా స్పష్టంగా తెలియజేసినందుకు ముందుగా ఆయన స్వాగతిస్తున్నారని అన్నారు. గత టిడిపి పాలనలో రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు నేను శాంక్షన్ తెచ్చుకుంటే, రాజుపాలెం, రామవరం రోడ్డు 29 కోట్ల రూపాయలు ఆనాటి పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం శాంక్షన్ తెచ్చుకున్నారని ఈ రెండు రోడ్లు నేను పూర్తి చేయించుకున్నానని ఆ రోడ్డుకు టెండర్లు పిలవకపోవడం తర్వాతే ఎన్నికల రావడం ఎన్నికల్లో వైసీపీ గెలుపొందించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ రోడ్డుతో పాటు 14 వర్కులు కలిపి కాసులకు కక్కుర్తి పడి గత వైసిపి ప్రభుత్వం టెండర్లు పిలవడంతో ఆ పనులు సబ్ కాంట్రాక్టు ద్వారా డ్రైనేజీలు, కొద్ది దూరం సిమెంట్ రోడ్లు వేసి కాంట్రాక్టర్కు డబ్బులు చెల్లించకపోవడంతో ఆ ఆగిపోయాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయనను ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు కాదని ఆయనను ఇన్చార్జిగా సంవత్సరం కాలం కొనసాగించారని అప్పుడు ఈరోజు ప్రభుత్వంతో చెప్పి పూర్తి చేయాలని గుర్తు రాలేదా నరసింహ అని నెహ్రూ అన్నారు. ఈరోజు సంవత్సర కాలంలోనే కోట్లాది రూపాయలతో మల్లిసాల గోకవరం రోడ్డు, రామవరం ఇ ర్రిపాక రోడ్డు ఇలా అనేక రోడ్లు వేయి వేయించటమే కాకుండా సిమెంట్ రోడ్లు, నాలుగు గ్రామాలకు 3000 ఎకరాలకు మూడున్నర కోట్లతో 25న జ్యోతుల పాపారావు ఎత్తిపోతల పథకాన్ని కూడా టెండర్లు పిలవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 22వ తేదీన ఉమ్మడి జిల్లాలో 42 కోట్లు పనులకు టెండర్లు పిలవగా కాకినాడ జిల్లాకు 32 కోట్లు, అదేవిధంగా నియోజకవర్గంలో 18 కోట్లతో టెండర్లు పిలవడం జరుగుతుందని అన్నారు. రాజుపాలెం, రామవరం రోడ్డుకి తాత్కాలిక మరమ్మతుల కోసం 28 లక్షలు సాంక్షన్ చేయించి పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. గత 15 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించి సొంత రోడ్డు వేయించుకోకుండా నన్ను విమర్శించడం నీకు తగునా నరసింహ అని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, వాసిరెడ్డి ఏసు దాసు, సత్తి సదాశివరెడ్డి, చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం లో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న వరి పంటలపై ఆశించే తెగ్గుళ్లను, పురుగులను అరికట్టడానికి డ్రోన్ సహాయంతో కషాయాలను పిచికారీ చేయిస్తున్నామని గోకవరం మండలం ఎంఎంటిఎల్ బసవన్న గౌడ్, ఎంటి దేవి తెలిపారు. మండలం లోని జి. కొత్తపల్లి గ్రామం లో నాగేశ్వరావు గారి వరి చేలుపై వేపపిండి కషాయంంపాల ఇంగువంచేపబెల్లం ద్రావణం కలిపి అధికారులు, రైతులు సమక్షంలో గురువారం పిచికారీ చేయడం జరిగింది. జిల్లా లోని 45 వేల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేయాలనే లక్ష్యం తో ప్రణాళిక రూపొందించమని అందులో భాగంగా డ్రోన్ సహాయంతో పిచికారి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ఇందుకోసం 30 డ్రోనులు వినియోగిస్తున్నామని తెలియ జేశారు. మండలం లోని ప్రతి గ్రామం లో ని రైతులకు కషాయాల పిచికారీ కొరకు డ్రోన్ లను అందుబాటులో ఉంచామని వివరించారు. దీని వలన రైతులకు ఖర్చు తగ్గడం తో పాటు సమయం ఆదా అవుతుంది అని అలాగే ప్రతి వరి దుబ్బు పై మందు పిచికారీ జరిగి మంచి దిగుబడి లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ మంగారత్నం, మోడల్ మేకర్ కె.రమేష్, ఐసిఆర్పి కరుణజ్యోతి మరియు రైతులు పాల్గొన్నారు...

## రాబోయే కాలంలో ముష్కిం చెరువు కలుషితం



రాజేంద్ర నగర్,ఆగస్టు 21(నేటి శుభోదయ):భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ స్థానిక నాయకులు ప్రాభిప్రాయ సేకరణ సందర్భముగా పుప్పాలగూడ పరిధిలో నిర్మిత మవుతున్న బహుళ అంతస్తు సముదాయాలు అయినటువంటి అపర్ణ జినాన్,సాస్ ఐవా మద్య గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పరిశీలించడం జరిగినది. బుల్కాపూర్ నాలాపై కొన్నిచోట్ల సహజ ప్రవాహానికి అడ్డుగా చిన్నపాటి పైపులు వేసి తాత్కాలిక రోడ్లు నిర్మించడం జరిగింది. మురుగునీటి వ్యవస్థను సరి దిద్దకుండా అపర్ణ జినాన్ ప్రక్కగా మురుగు నీటిని హాల్ మార్క్ విసినియా దగ్గర ఉన్న గండిపేట్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారి పైప్లైన్ మీదుగా తాత్కాలిక మురుగు పారుదల ఏర్పాటు చేయడం జరిగింది. దీని కారణంగా రాబోయే



కాలంలో అటు ముష్కిం చెరువు కలుషితం అవడం ఇటు స్థానికులకు మురుగు నీటి కారణంగా పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నది. మంచినీటి పైపు లైనుపై మురుగు నీరు ప్రవహిస్తున్న కారణంగా రాబోయే కాలంలో హైదరాబాదుకు సరఫరా అవుతున్న మంచి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం నిర్మితమవుతున్న బహుళ అంతస్తుల సముదాయాల గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి





సహజంగా ప్రవహించే నీటి అడ్డు కట్టలను తొలగించాలి. బహుళ అంతస్తు సముదాయాలు కొరకు నిర్మించిన రెడీ మిక్స్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించని కారణంగా వాయు కాలుష్యం పెరగడంతో పాటు ప్రక్కనే ఉన్న నీటి వనరులపై కాలుష్య ప్రభావం చూపుతున్నది. అందుకు సంబంధించి మణికొండ మున్సిపాలిటీ అధికారులు,హెచ్.ఎం.డి.ఏ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్,హైడ్రా,కాలుష్య నియంత్రణ మండలి,ఇరిగేషన్ శాఖ వారు సంయుక్తంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించి తక్షణమే నాలాను పునరుద్దించే కార్యక్రమం చేపట్టాలని,పర్యావరణాన్ని కాపాడాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంతోష్, యాలల కిరణ్,ఆరిఫ్ మొహమ్మద్,రాజేంద్రప్రసాద్,దస్తగిర్ తది తరులు సేకరించిన సమాచారం మేరకు ఏకాభిప్రాయం వెళ్ళిబుచుతూ ప్రజా సంక్షేమ కోరి తగిన చర్యలను చేపట్టి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులు ఉపయోగించే వనరుల మేళ ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: ఆగస్టు 21(నేటి శుభోదయ): టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ పాఠాలను మరింత ఆకర్షణీయంగా విద్యార్థులు సులభంగా




అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులు ఉపయోగించే వనరులు సాధనాలు ఇవని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం నిజామాబాద్ నార్త్ మండలంలో ఇట్టి మేళాను ప్రారంభించారు. ఇట్టి పాఠ్యపుస్తకాలు,చార్టుల నుండి నమూనాలు నిజమైన వస్తువులు ఇంటరాక్టివ్ వైట్ బోర్డుల వంటి సాంకేతికత వరకు ఏదైనా ఉండవచ్చన్నారు. విద్యార్థులు నేర్చుకోవడంలో సహాయ పడటానికి ఉపాధ్యాయులు ఉపయోగించే సహాయకాలు అవి దృశ్య,శ్రవణ లేదా స్పర్శ కావచ్చు. టిఎల్ఎంలు వియుక్త భావనలను మరింత నిర్దిష్టంగా చేయడానికి విద్యార్థుల దృష్టిని ఆకర్షించడానికి విభిన్న అభ్యాసన శైలులకు అనుగుణంగా ఉండటానికి సహాయపడతాయి అని డీఈవో అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ బాలకిషన్ ఎం ఈ ఓ ఆర్ వి ఎన్ గౌడ్ సి హెచ్ ఎం ఎస్ శంకర్ శ్రీనివాస్ స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి మేళ చాలా బాగుందని అదేవిధంగా ఉపయోగకరమైందని డీఈవో సంతోషం వ్యక్తపరిచారు.

## అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం!..

పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలి!..

సహాయ సహకారాలు చేస్తానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు!..

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్!..

జిల్లాఎస్పీ అమిత్ బర్ధన్!..

జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా!..



వి.ఆర్.పురం, ఆగస్టు 21(నేటి శుభోదయ ప్రతినిధి )వరద బాధితులకు అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం, పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జిల్లా ఎస్పీ అమిత్ బర్ధన్,జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ,స్పష్టం చేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముంపు మండలాల్లో పర్యటించిన జిల్లా అధికారులు! జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లాఎస్పీ అమిత్ బార్ధర్, జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, లోతట్టు గ్రామ ప్రజలు ముందుగానే పునరవస కేంద్రాలకి తరలి వెళ్లాలని!సహాయ సహకారాలు అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలని, సూచించారు. అధికారులు ప్రజలకు పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అత్యవసర వేళలలో రెవెన్యూ సిబ్బందిని కానీ పోలీస్ సిబ్బందిని కానీ సంప్రదించాలని అందుకనుగుణంగా ముందుకెళ్లాలని కోరారు. ప్రభుత్వం నుండి అన్నీ రకాల సదుపాయాలు అందేలాగా చేస్తామని వివరించారు. ముంపు ప్రాంత ప్రజలు వరదలసమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేసిన జిల్లా ఎస్పీ. ఈ పర్యటనలో ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) కన్నపు రాజు, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్( సి.ఐ)సి. హెచ్, గోపాలకృష్ణ, ఎస్పై సంతోష్ కుమార్, తహసిల్దార్ సరస్వతి రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేకరులు,వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు.







## తాటి చెట్టు పై నుండి పడిన గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: ఆగస్టు 21(నేటి శుభోదయ)(సిరికొండ): సిరికొండ మండల కేంద్రంలో గీతా కార్మికునిగా పనిచేస్తున్న అట్టిమల్ల శ్రీనివాస్ గౌడ్ గురువారం తాటి చెట్టు పైన గీత గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడటంతో ఎడమ కాలు విరిగిపోయిందని స్థానికులు తెలిపారు. గతంలో ఇదే తాటి చెట్టు పై నుండి అట్టి మల్ల శ్రీనివాస్ గౌడ్ మొకు జారి పడడం ఇది రెండవసారి, మొదటిసారి కుడికాలు పలు జాగాలలో విరగడంతో వైద్యం చేయించుకోవడం జరిగిందని పూర్తిగా కోలుకోలేకున్న ఇంటి పరిస్థితులకు తలొగ్గి తాటి చెట్లు ఎక్కుతున్నాడని, ఇప్పుడు ఎడమ కాలు విరగడంతో ఇంటి పెద్ద దిక్కు ప్రమాదానికి గురికావడంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని వారు కోరుతున్నారు. గాయపడ్డ శ్రీనివాస్ గౌడ్ ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# యువతి,యువకులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలి



## అదనపు కలెక్టర్ అంకిత్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): జిల్లాలోని ప్రభుత్వ ఐ.టీ.ఐలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో యువతీ, యువకులు ప్రవేశాలు పొంది,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో గురువారం ఐ.టీ.ఐ కళాశాల ప్రిన్సిపాల్స్ తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఐటీఐలు,ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు.ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 28వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నందున జిల్లాలోని అన్ని ఐ.టీ.ఐ లలో నిరుద్యోగ యువత వివిధ కోర్సులలో ప్రవేశాలు తీసుకుని శిక్షణ పొందేలా చొరవ చూపాలని డీఆర్డీఓ సాయాగౌడ్,డీఐఈఓ రవికుమార్ లకు సూచించారు.ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ లో నైపుణ్య ఆధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని,ఆయా కోర్సుల ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కువ సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు,నిరుద్యోగ యువతీ,యువకులు ఐటిఐ,ఏటీసీ కోర్సులలో చేరేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.గ్రామగ్రామాన ఏటీసీ కేంద్రాల గురించి తెలియజేస్తూ,ఈ నెల 28వ తేదీ లోపు అర్హులైన వారు స్పాట్ అడ్మిషన్లు పొందేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. 10వ తరగతి ఉత్తీర్ణత కల్గిన అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ కేంద్రాలకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరై,ఆయా కోర్సులలో శిక్షణ కోసం ప్రవేశాలు పొందవచ్చని అన్నారు.ఈ సందర్భంగా స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి రూపొందించిన గోడప్రతులను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ జి.యాదగిరి,బోధన్ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ కె.శాంతారాం,కమ్మర్పల్లి ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ఎం.కోటిరెడ్డి,భీంగల్ ఐ.టి.ఐ సీనియర్ అసిస్టెంట్ టి.దామోదర్ చారి,ఏ.టీ.ఓ సిహెచ్.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సంతాపూర్ గ్రామంలో బోనాల సంబరాలు





కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): సంతాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగే బోనాలు ఈసారి కూడా అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ – "మన సాంప్రదాయాలు, సంస్కృతి కాపాడుకోవడం బాధ్యత మనదే. ప్రతి హిందూ కుటుంబం తమ ఆచార వ్యవహారాల ప్రకారం పాల్గొని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం" అని తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాలు కలిసిమెలిసి ఒకే దాటిపై ఐక్యతగా పాల్గొని వేడుకలను మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొరముని రాజు, కారింగుల అంజయ్య, సురేందర్ రెడ్డి, శివకుమార్, రాజు, కృష్ణయ్య, పెద్ద అంజయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన స్థానిక ఎంపీడీవో



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ) (సిరికొండ): చిన్నవాల్గోట్ గ్రామంలో గురువారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు,మేస్త్రి వాళ్లకు పలు సూచనలు చేసి త్వరగా ఇల్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.తాపీ మేస్త్రీలు మాట్లాడుతూ రెండు మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనులు సాగలేదని శుక్రవారం నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు తొందరగా రావడం చాలా సంతోషించదగ్గ విషయమని తెలిపారు.కార్యక్రమంలో సిరికొండ మండల ఎంపీడీవో,హౌసింగ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శి,సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి,డిసిసి కార్యదర్శి ఎర్రన్న,స్థానిక కాంగ్రెస్ నాయకులు బాడాల మైపాల్,గ్రామ శాఖ అధ్యక్షులు రొండ్ల గోవర్ధన్,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సాయి రెడ్డి,కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ అందించే బాధ్యత మేము తీసుకుంటాం



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) :రైతులు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదు, మామిడి కాయలను ఫ్యాక్టరీలు,రాంపులకు తరలించిన రైతులందరికీ ప్రభుత్వ సబ్సిడీ అందుతుంది. వివరాలు అన్ని సక్రమంగా ఉన్నాయి.లేని వారి వివరాలు సేకరిస్తున్నాము. రైతులకు అండగా ఉంటాం,రైతులు ఓపిక వహించి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సహకరించాలి అంటూ ఉద్యానవన శాఖ అధికారిణి సంతోషి కుమారి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, ఎల్లంకివారి పల్లి,దిగువపోకలవారిపల్లి తదితర పంచాయతీ పరిధిలో గురువారం మామిడికాయల వివరాలు పరిశీలన కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించారు. ఇప్పుడు వచ్చిన లిస్టు తొలి లిస్టు మాత్రమే,ఇంకా పూర్తి స్థాయిలో లిస్టు వస్తాయి. రానివారు దిగులు చెందకుండా అధికారులు అడిగిన వివరాలు అందించండి. సబ్సిడీ అందించే బాధ్యత మేము తీసుకుంటాం అని హెచ్ ఓ సంతోషి కుమారి రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గణేష్, దినేష్, వి హెచ్ ఏ తేజశ్రీ, వి ఏ ఏ లు జ్యోతిర్మయి, వేదవతి, సుజాత, దినేష్, టిడిపి నాయకులు గోపి నాయుడు, గణేష్ రైతులు పాల్గొన్నారు.

# సమస్యలు అధికారులకు చేరవేశాం!

## ఎస్తై సంతోష్ కుమార్!



వి.ఆర్.పురం, ఆగష్టు 21(నేటి శుభోదయ ప్రతినిధి):వడ్డిగూడెం కాలనీ సమస్యలు అధికారులకు సమాచారం చేరవేశాంమని,ఎస్సై సంతోష్ కుమార్, స్పష్టంచేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,చింతూరు ఎడిషన్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా, సర్కిల్ ఇన్స్పెక్టర్,( సి.ఐ )కన్నప్పరాజు, వడ్డిగూడెం, కాలనీ సందర్శించి ప్రజలను గోదావరి వరదలకు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలకు సూచించారు.చిన్న పిల్లలను, ముసలి వాళ్ళను, పెద్దలను ముందుగానే తరలించాలని సూచించడం జరిగిందని వివరించారు. కాలనీ వాసుల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించామన్నారు. పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరామని చెప్పారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారితో సమీక్ష సమావేశం

**ఖలీల్ వాడి లో ట్రాఫిక్,రాంగ్ పార్కింగ్,సెల్లార్ పార్కింగ్ చర్చ**

**భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పార్కింగ్**

**త్వరలో సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు**

**నేటి నుంచి కలీల్ వాడిలో వన్ వే ఏర్పాటు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పోలీస్ కమాండ్



కంట్రోల్ హాల్ యందు "సమీక్ష సమావేశం" నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరై పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఖలీల్ వాడి యందు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగముగా ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందులో ప్రధానంగా ట్రాఫిక్,రాంగ్ పార్కింగ్,సెల్లార్ పార్కింగ్ మొదలగు విషయాల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది.ప్రతి హాస్పటల్ సంబంధించిన వారు వారి పరిధిలో ఉన్నటువంటి మెడికల్స్,పార్కింగ్ స్థలాలు,ఫుట్పాతులు,ఎంక్రోచ్మెంట్లు ( ఆక్రమణలు ) అంబులెన్స్ గురించి సంబంధిత డాక్టర్ల సూచనలు సలహాల మేరకు విని,భవిష్యత్తులో వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం క్షుణ్ణంగా తెలియజేశారు.జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయం పరుచుకుంటూ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కౌన్సిల్ భవిష్యత్తులో అన్ని రకాల సమస్యలపై తక్షణ పర్యవేక్షణ చేసి వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియం పేడ్ పార్కింగ్ గా ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో 24 గంటల వరకు కారుకు 50 రూపాయలు,ఆటోకు 30 రూపాయలు,ద్విచక్ర వాహనానికి 20 రూపాయలు విధించడం జరుగుతుందని ఇట్టి సౌకర్యాన్ని హాస్పిటల్స్ కు వచ్చేటువంటి పేషెంట్లు వారి బంధువులకు తెలియజేయాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మెడికల్ గైడ్లైన్స్ తూ.చా తప్పనిసరిగా పాటించాలని ఇట్టి సూచనలు ఎవరైనా పాటించని యెడల వారిపై ప్రభుత్వపరంగా గల జరిమానాలు లైసెన్సుల రద్దు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి,డిఎం అండ్ హెచ్ ఓ రాజశ్రీ,అదనపు మునిసిపల్ కమిషనర్ రవి,ఐఎంఏ ప్రెసిడెంట్ అజ్జ శ్రీనివాస్,నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,ఐఎంఏ సంబంధించిన డాక్టర్లు పాల్గొనడం జరిగింది.

# ధర్మారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన రామగుండం సిపి

**24×7 ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది**

**బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలి**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**




మంథని/పెద్దపల్లి, ఆగస్టు–21 (నేటి శుభోదయ) : పోలీసులు ప్రజల భద్రత, రక్షణ, బాధితులకు న్యాయం చేయడానికి 24×7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ అధికారులు పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలనీ పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గురువారం ధర్మారం పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు.



తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ, గ్రామ పంచాయతీ, రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ధర్మారం పోలీస్ స్టేషన్ ముఖ్యమైనది,ఈ ప్రాంత అభివృద్ధి కూడా జరుగుతుంది. కావున ఈ ప్రాంతంలో ఏ విధమైన నేరాలు జరుగుతున్నాయి ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవాలి అని ఎస్ఐ కి ఆదేశాలు సూచనలు చేయడం జరిగింది. గతంలో ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేవు అదేవిధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి. ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి. ఎవరి వైపు న్యాయం ఉంటుందో పోలీసు వారి వైపు ఉండాలి అన్నారు. ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు తెలియజేయు ఏమనగా ఏదైనా బాధ ఇబ్బంది ఉన్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ కి రావాలని 24×7 పోలీసులు ఎల్లాప్పుడు అందుబాటులో ఉంటారని బాధితులకు న్యాయం చేయడానికి పోలీస్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని




సూచించారు. ధర్మారం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్న



## వాళ్లకటి రాజ్ కుమార్.

రాజేంద్రనగర్,ఆగస్టు21(నేటి శుభోదయ):చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తాము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ తెలిపారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్,మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య అధ్యక్షతన 30 మంది చేనేత కార్మికులకు శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు.అధ్యక్షులు పున్న కృష్ణయ్య తెలంగాణ పద్మ శాలి ప్రతినిధులకు,అతిధులకు ఘనంగా శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ మాట్లాడుతూ..చేనేత కార్మికులు ఎన్నో కష్టాలు పడుతూ తమ జీవితాన్ని గడుపుతున్నారు.వారికి సరైన న్యాయం జరగేలా కృషి చేయడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా చేనేత కార్మికులకు పెన్షన్ విషయంలో న్యాయం జరిగేలా నా వంతు సహాయం అందిస్తాను అని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ పద్మశాలి ప్రతినిధి ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ..చేనేత కార్మికులు ఎంతో కష్టపడి సమాజానికి సేవ చేస్తున్నారు.వారి శ్రమకు సరైన గుర్తింపు రావాలి.ఈ సన్మానం వారిలో నూతనోత్సాహం కలిగిస్తుంది.భవిష్యత్తులో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి మా పద్మశాలి సంఘం కృషి చేస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్,జనరల్ సెక్రెటరీ కార్యాలయం వడిచెర్ల మారుతి,జాయింట్ సెక్రెటరీ జోగి సూర్య ప్రకాష్,సెక్రెటరీలు ధ్రువ కుమార్,శ్రీనివాస్, పద్మ శాలి ప్రతినిధులు మసున వెంకటేష్,గంజి వెంకటేష్,దొంత రాజు,బొల్ల నరేందర్,కొంపల్లి జగదీష్,మునిగాపాటి వెంకటేష్ శిరిసిల్ల నారాయణ,యేదిరే వెంకటేష్, ఏర్వ కుమారస్వామి,దస బాలరాజ్,సంగ్గి శెట్టి లక్ష్మణ్, మహేష్,అదేట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరి కృషి కేశ దాస సూచనలతో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) : పీలేరు హరినామ సంకీర్తన కేంద్రంలో తిరుపతి ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో శ్రీహరి కృషి కేశ దాస సూచనలతో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు అత్యంత ఘనంగా భక్తులు జరుపుకున్నారు. సుభద్ర బలరామ సమేత జగన్నాథుడు కృష్ణ బలరాముల విగ్రహాలకు పుష్పాభిషేకం అత్యంత వైభవముగా నిర్వహించారు. 56 రకాల వంటకాలతో నైవేద్య భోగాన్ని అర్పించడం జరిగింది భక్తులు ఎంత ఉత్సాహంతో ఉత్సవాలలో పాల్గొని పుష్పాభిషేకం చేసి భక్తి గీతాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో తిరుపతి ఇస్కాన్ మందిరం,పరవేక్షకులు మురళి గోవింద ప్రభు.. శ్రీహరి హృషి కేశ దాస ప్రభువు.. భక్తులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలు సిద్ధమయ్యాయి



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) :వినాయక చవితి పండుగకు వినాయక విగ్రహాలు సిద్ధమయ్యాయి. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు లోని పీలేరు మార్గంలో పెట్రోల్ బంక్ పక్కన. శంకర. వినాయక విగ్రహాలను వివిధ రూపాల్లో అందంగా తయారు చేశారు. వినాయక విగ్రహాలను భక్తుల కోసం తక్కువ ధరలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు శంకర తెలిపారు.

# జల్లేపల్లి పాఠశాల బాలికలకు సైకిళ్ల పంపిణీ




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ల చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ జరిగింది. మొత్తం 32 మంది పేద బాలికలు ఈ సదుపాయం పొందగా, పాఠశాలకు వెళ్లడం సులభమవుతుందని విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధార రాజేష్, పి.ఈ.టి. రాజేశ్వరి,




ఉపాధ్యాయులు పుల్లయ్య , పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిల్లు అందుకున్న జల్లేపల్లి ఉన్నత పాఠశాల బాలికలు. వరద దీక్షిత, బోడ లిఖిత, గుగులోతు హిందు, బానోత్ కరుణ, బి. లక్ష్మి ప్రవతి, ఐ. రాజేశ్వరి, బి. గౌతమి, కోతుల సంధ్య, దడిదల చిట్టి, ఎస్డి. జువేరియా, డి. ఐషయ, యు. గౌతమి తదితరులు పాల్గొన్నారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థినులు: పుల్లూరి వైష్ణవి, వరద సాయి ప్రియ, బి. వైశాలి, అజ్మీర తేజశ్రీ, తేజావత్ శ్రావణి, అజ్మీర శ్రీనిధి, జరుపుల రేవతి, ఎస్.కె. ఫాతిమా, బోస్ వైష్ణవి, కె. అకిరా నందన, బి. ప్రవళిక, గుగులోత్ భార్గవి, బోడ మధులత, గుంజ సమంత, గుగులోతు అక్షిత, జరుపుల సాయి ప్రియ, బానోత్ అభిలాష, బానోత్ రిషిత, బానోత్ మహాలక్ష్మి, బానోత్ నిహారిక తదితరులు.సైకిల్ లభించడం పట్ల బాలికలు సంతోషం వ్యక్తం చేస్తూ – పాఠశాలకు సమయానికి చేరుకోవడమే కాకుండా చదువులో మరింత కృషి, పట్టుదలతో చదివి పాఠశాలకు మాతల్లిదండ్రులకు మంచి పేరు చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ – గ్రామీణ పేద బాలికల చదువును ప్రోత్సహించడంలో ఇది ఎంతో ఉపయోగకరమని అభినందించారు.

## పారిశుద్ధ్య చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) :ప్రస్తుతం వర్షాకాలం కావున అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పారిశుద్ధ్య చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీని గురువారం జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి.. సేంద్రియ ఎరువు తయారీపై వివరాలు ఆరా తీశారు.. పారిశుద్ధ్య సిబ్బంది తెల్లవారి నుంచి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఎక్కడ నిర్లక్ష్యం వద్దని అన్నారు.అనంతరం స్వచ్ఛభారత్ పై పలు సూచనలు చేశారు. డిపిఓ వెంట డిప్యూటీ ఎంపీడీవో హరి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,జూనియర్ అసిస్టెంట్ కిరణ్, తదితరులు ఉన్నారు.

## గుంటూరు నగర మేయర్ మరియు స్టాండింగ్ కమిటీ చైర్మన్ కోవెలమూడి రవీంద్ర (నాని) అధ్యక్షతన గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ నందు జరిగిన స్టాండింగ్ కమిటీ (స్థాయి సంఘం) సమావేశము నందు నగరాభివృద్ధి కొరకు అధికారులు ప్రతిపాదించిన పలు ప్రియాంబుల్స్ పై చర్చించి, ప్రజోపయోగకరమైన పలు అంశాలను ఆమోదించుట జరిగింది.



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ఈ సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఏ.యస్ , సెక్రటరీ బి. శ్రీనివాసరావు, డిప్యూటీ



కమిషనర్ డి. శ్రీనివాసరావు , ఇంచార్జి ఎస్ఈ సుందర్ రామిరెడ్డి , రెవిన్యూ సూపరింటెండెంట్ రవి కిరణ్ రెడ్డి , స్టాండింగ్ కమిటీ సభ్యులు ఈరంటి వరప్రసాద్ , షేక్ మీరావలి , కొమ్మినేని కోటేశ్వరరావు , దాసరి లక్ష్మీ దుర్గ ,ముప్పవరపు భారతి , నగర పాలక సంస్థ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో
# గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి
### అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం
### గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



మంథని/గోదావరిఖని, ఆగస్టు-21(నేటి శుభోదయ) : గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను, సందేహాలు, తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి. మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ ను వాడాలని సూచించారు.అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి. మండపల వద్ద సరైన



పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి.ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదు అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి.భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలీసులు, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి.ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ అభినందనీయం
### ఐ టీడీపీ నేత సతీష్ బాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: సమాజ సేవకు తెలుగుదేశం పార్టీ కేడర్ ముందుకు రావడం సంతోషంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఐ టీడీపీ నేత గాలి సతీష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా గురువారం నగరంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ సమాజ సేవకు ముందుంటారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీతో పీ ఫోర్ కార్యక్రమం ద్వారా సమాజ సేవకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం



అభినందనీయమన్నారు. అనంతరం వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలికులు గంజం రాఘవేంద్ర, యువ నాయకులు మన్నెం నాగమల్లేశ్వరరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కార్పొరేటర్స్ మీరావాలి, యాల్లావుల అశోక్, డివిజన్ అధ్యక్షులు రియాజ్, జమీర్, కిరణ్, సత్యనారాయణ, రియాసత్, గొల్ల ప్రభాకర్, కోటా పిచ్చిరెడ్డి, మల్లెంపూడి శ్రీనివాస్, చల్లా ఆంజనేయ ప్రసాద్, వంగర ఏడుకొండలు, గోల్డ్ రఫీ, బత్తిని శంకర్, అస్గర్, బాజీ, ఆరిఫ్, బ్రహ్మం, ఆదినారాయణ, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి
# 12000 రూపాయలు వెంటనే ఇవ్వాలి
### తిమ్మిడి హనుమంతరావు జిల్లా కార్యదర్శి



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన 20 నెలలు ఏమి ఇవ్వలేదు. తీవ్రమైన జాప్యం చేసి ఏడాదిలో రెండు తప్పులుగా 6000. రబ్బికి. 6000 ఖరీఫ్ సీజన్లో వారిగా ఇస్తానని జనవరి 26న, 2025 నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రారంభించారు. ఆరు నెలలు పూర్తయింది ఖరీఫ్ సీజన్ వచ్చింది 6000 రూపాయలు ఇవ్వాలి కానీ ఏమీ ప్రభుత్వం మాట్లాడటం లేదు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. గురువారం పిండిప్రోలు గ్రామానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీనివాస రెడ్డి కి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. సెప్టెంబర్ ఐదున జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చేయాలని. సెప్టెంబర్ 10న చలో సెక్రటేరియట్ కార్యక్రమం లో వ్యవసాయ కూలీల అందరి పాల్గొవాలని పిలుపు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ కూలీల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఎలా ఉందో అర్థమవుతుంది 17 లక్షల మందికి ఇచ్చిన కూడా 2000 కోట్లు మాత్రమే అవుతుందని ఇది ప్రభుత్వానికి పెద్ద భారమైన విషయం కాదని కటిక దరిద్రులుగా బ్రతుకుతున్న వ్యవసాయ కూలీలందరికీ జీవన భృతి ఇస్తున్న చేనేత,, బీడీ కార్మికులకు నెలకు 2000 పెన్షన్ లాగా వ్యవసాయ కూలీలందరికీ ఇవ్వాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ప్రకారం రూ 4000 ఏడాదికి రూ 4800 0 ఇవ్వాలి ఏ డిమాండ్ లో అతిశయక్తే లేదు. వ్యవసాయ కూలీలందరికీ సమగ్రంగా గుర్తించి రూ 12,000 వెంటనే ఇవ్వాలి. వ్యవసాయ కూలీలకు ఎన్ఆర్ఈజీఎస్ పని నిబంధనను వర్తింప చేయరాదు. వ్యవసాయ కూలీలందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. మంత్రి పొంగులే శ్రీనివాసరెడ్డి స్పందించకపోతే రాబోవు రోజుల్లో వ్యవసాయ కార్మికుల తోటి ప్రజా పోరాటాల నిర్వహిస్తామని తిమ్మిడి హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కమకోమట్టి నాగేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు. అఖిలభారత ఐక్య రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు బానోతు శంకర్, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఆరెంపుల వెంకన్న. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు పులిగుజ్జు వెంకటస్వామి, పోతులూరు, పరికపల్లి నరేష్,గోకనపల్లి బోసు, గుర్రం అమ్మాయి, సోమనబోయిన మల్సూరు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు
### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
### సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గువ్వల గూడెం గ్రామంలో ఖమ్మం కోదాడ జాతీయ



రహదారి నుండి బాల సముద్రం వరకు కోటి 55 లక్షల రూపాయలతో చేపట్టిన బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 25 లక్షలతో నిర్మించనున్న నేలకొండపల్లి ఏరియా పశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు, బుద్దారం గ్రామంలో 7 కోట్లతో చేపట్టిన నేలకొండపల్లి గంద్రాయి రోడ్డుపై బ్రిడ్జి పనులకు, అప్పలనరసింహాపురంలో 14 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గువ్వల గూడెం గ్రామంలో గతంలో 78 లక్షలు ఖర్చు చేసి అంతర్గత సిసి రోడ్లు వేయడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేశామని అన్నారు. గత 20 నెలల కాలంలో గువ్వలగూడెం గ్రామానికి 2 కోట్ల 60 లక్షల వరకు అభివృద్ధి నిధులు మంజూరు చేసామని అన్నారు. నేలకొండపల్లి పట్టణానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసామని, కోటి 59 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని అన్నారు. బౌద్ధ స్తూపం అభివృద్ధికి 2.5 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే వీటికి టెండర్లు పిలుస్తామని, గ్రంథాలయానికి 53 లక్షలు, మొత్తం కలిపి నేలకొండపల్లి మండల కేంద్రానికి దాదాపు 13 కోట్లు అభివృద్ధి కోసం అందించామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామంలో 45 లక్షలతో సిమెంట్ రోడ్డు, బుద్ధారం తండా రాజారం



పేట నుండి అకారం వాగు వరకు 2 కోట్లు, బుద్దారం నుంచి రాజారం వరకు కోటి 97 లక్షలతో బీటీ రోడ్డు, మొత్తం గడిచిన 18 నెలల కాలంలో బుద్ధారం గ్రామానికి 11 కోట్ల 40 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక



పరిస్థితులు సహకరించక పోయినా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ, ఉగాది నుంచి రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 25 డివిజన్ నందు 1.66 కోట్ల సిసి రోడ్లు, కల్వర్టులు మరియు హాట్ మిక్స్ బిటి రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపన చేసిన గుంటూరు నగర మేయర్ కోవెలమూడి



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 25 డివిజన్ నందు 1.66 కోట్ల రూపాయల అంచనాల విలువతో కొత్త కాలనీ,దుర్గా నగర్,కావేరి నగర్ తదితర ప్రాంతాలలో సిసి రోడ్లు, కల్వర్టులు మరియు హాట్ మిక్స్ బిటి రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపన చేస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి గారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల గారు,,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్‌డిఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కోట మైసమ్మ అమ్మవారికి
# కిరీటము, వడ్డానం భాహుకరణ



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలోని వేముల నర్వ గ్రామపంచాయతీలో జరుగుతున్న బోనాల మహోత్సవాల్లో భాగంగా నేడు కోట మైసమ్మ అమ్మవారికి కొత్త



కిరీటము మరియు వడ్డానం భాహుకరణ చేశారు. భక్తుల నిండైన అర్పణతో సుమారు ?40,000 వ్యయంతో వెండితో తయారు చేసిన కిరీటం, వడ్డానాన్ని అమ్మవారిని అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు వున్నవాడ అర్చన రమేష్ గౌడ్, వరలక్ష్మీ మనోహర్ గౌడ్, రాజేశ్వరి, పూజారి వేణుగోపాల్ శర్మ, నరసింహ, ప్రభాకర్ పాల్గొని అమ్మవారి కటాక్షం కురవాలని ప్రార్థించారు. గ్రామస్తులు, భక్తులు గణనీయంగా హాజరై మహోత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## నీ భక్తులను చల్లంగా చూడు తల్లి... బండ వేణు కురుమ
### కోలాన్ గూడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షుడు బండ వేణు ఆధ్వర్యంలో.. బోనాలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కొలన్ గుడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షులు బండ వేణు మాట్లాడుతూ.... గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం జరిగింది పోచమ్మ తల్లి మరియు మార్గమ్మ తల్లికి బోనాలు ఘనంగా గ్రామ ప్రజలందరూ సమర్పించుకోవడం జరిగింది గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరూ పైన ఉండాలని కుర్మా సంఘం అధ్యక్షుడు బండ వేణు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. బండ రాజు. బండ మహేష్ రాసుల, శ్రీశైలం, గౌర బీరప్ప, శ్రీశైలం, శేకర్., శ్రీకాంత్ ,%ం% సోమ, రాజు, సోమ, జగన్, పోతురాజ్ ప్రశాంత్ గౌడ్, పోతురాజు శేకర్గోరికెళ్ళ బీరప్ప గౌడ్,గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# స్త్రీ శక్తి పథకం మహిళలకు వరం



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) :పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం లో కూటమి ప్రభుత్వం పాలనలో సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ లెక్కల ధనంజయ నాయుడు టిడిపి నాయకులు, కుమార్ రెడ్డి,రవి నాయుడు, గోపి నాయుడు, మహేష్, హరినాథ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మీసాల చంద్రబాబు, ఏఎంసీ డైరెక్టర్ కుమార్ రాయల్, కార్యదర్శి మనోహర్ రాయల్,మధు రాయల్ , హరి, భూపతి మునిశేఖర్, వెంకట్, భీమవరం చైతన్య, పాల్గొన్నారు.

## ఎన్డీసీసీబీ డిచ్ పల్లి బ్రాంచ్ మేనేజర్ పై ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డికి ఫిర్యాదు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలో పొదుపు సంఘాల మహిళలు,డ్వాక్రా సంఘాలకు మంజూరైన రుణాలు గత రెండు నెలలుగా నిబంధనల పేరుతో ఇవ్వకుండా ఎన్ డీసీసీబీ డిచ్ పల్లి మేనేజర్ బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారని,డిచ్ పల్లి మండల మహిళా సమాఖ్య సభ్యులు ఎమ్మెల్యే కి తెలిపారు.బ్యాంకుకు వెళ్లిన మహిళలతో మేనేజర్ అసభ్యకరంగా దురుసుగా ప్రవర్తిస్తారని ఒక మహిళ అయి ఉండి సాటి మహిళలతో అమర్యాదగా వ్యవహరిస్తారని తెలిపారు,ఏదైనా సంఘం రుణము కట్టనిచో వి.ఓ.ఎ ల వ్యక్తిగత ఖాతా నుండి బెదిరించి,డబ్బులు ట్రాన్స్ఫర్ చేస్తారని తెలిపారు,నాబార్డ్ నిబంధనలు ఎన్డీసీసీబి అన్ని బ్రాంచ్లో వర్తిస్తవి కానీ వేరే ఎన్డీసీసీబీ ఏ బ్రాంచ్ లో కూడా లేని నిబంధనలు పెడుతూ ఖాతాదారులను మహిళా సంఘాలను ఉద్దేశపూర్వకంగా కక్షపూరితంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఎమ్మెల్యే తో తెలిపారు.మేము గతంలో ఎన్ డి సి సి బి హెడ్ ఆఫీస్ లో ఫిర్యాదు చేయగా నాపైనే హెడ్ ఆఫీస్ లో ఫిర్యాదు చేస్తారా నన్ను ఎవరు ఏమి చేయలేరు,మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి,మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని మాపై దురుసుగా మాట్లాడుతున్నారని వారు ఎమ్మెల్యే కి తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే బ్యాంక్ చైర్మన్ రమేష్ రెడ్డి కి చరవాణిలో మాట్లాడుతూ,అట్టి మేనేజర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలకు రుణాలు వెంటనే మంజూరు చేయాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర పాల ఏకిరి చైర్మన్ గా కందూరి నాగేశ్వర్ నాయుడు ప్రమాణస్వీకారం



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) : రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం విజయవాడలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ బీసీ వెల్ఫేర్ ఉమాదేవి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పాలయకిరి చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు పార్టీ స్థాపించడం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా 2013లో సర్పంచ్ గా జిల్లా కార్యదర్శిగా 2024 లో రాయచోటి ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేయడం జరిగిందన్నారు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టు చేసిన సమయంలో కూడా ముఖ్యమంత్రి విడుదల కోసం ఎన్నో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు అంతేకాకుండా మన ఐటీ శాఖ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసిన సమయంలో ఆయనతోపాటు పాదయాత్రలో సుమారు ఆయన వెంట నడిచామన్నారు తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే తగిన గుర్తింపు ఉంటుందన్నారు తన సేవలు గుర్తించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పాల ఏకిరి ఏకిలా వ్యాకుల నాయన వారి సంక్షేమ అభివృద్ధి సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు తనకి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి రాష్ట్ర రవాణా క్రీడా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు వీరు నాకు ఇచ్చిన బాధ్యతను నేను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలియజేశారు రాష్ట్ర పాలఏకిరి కులస్తుల అందరికీ అందుబాటులో ఉంటానని వారి ఆశయాల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తారని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి అర్నిసుల కృషి చేస్తానని అన్నారు పాల ఏకిరి చైర్మన్కు బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఒక ఛాంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అక్కడ అందరికీ అందుబాటులో ఉంటానన్నారు.

## మీకు నేను అండగా నేను ఉంటాం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనే మీకు అండగా ఉంటాం అని వైరా మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి పేర్కొన్నారు. గురువారం వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతిఏన్కూరు మండలం లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఉప సర్పంచ్ పోరకంటి




మోష్, తిమ్మన రామచంద్రరావు, నారా సరోజ, నూనావత్ ప్రేమ్ కుమార్, రేగళ్ల రాధమ్మ కుటుంబాలను ఆమె పరామర్శించి ఓదార్చారు . అనంతరం మృతి చెందిన వారి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## శ్రీరాం నగర్ లో ఏఐజి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి ఆగస్టు 21 మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామంలో ఏఐజి హాస్పటల్ వారు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గురువారం శ్రీరామ్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ చన్వెల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉచిత శిభిరంలో లివర్ స్కానింగ్, రక్తపరీక్ష, బిపి, షుగర్, పరీక్షలు చేసి వారికి ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శైలజ, బండి కీర్తి, మాజీ ఎంపిటిసి రామ్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ నరేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శిరీష శివశంకర్, అమరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ చారి, శ్రీపాల్ రెడ్డి, రఘు గౌడ్, మధుసూదన్ రెడ్డి, ఏ శ్రీను తదితర గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకోవాలి

అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు వస్తాయి

త్వరలోనే నూతన అక్రిడేషన్ కార్డులు వస్తాయి

ప్రభుత్వ నిబంధనల మేరకే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

జర్నలిస్టులు మీడియా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం




షాద్ నగర్,ఆగస్టు21(నేటి శుభోదయ):సమాజంలో దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకునేందుకు జర్నలిస్టులందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం అన్నారు.గురువారం షాద్ నగర్ పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే ఐజేయు షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ చైర్మన్ గుడుపల్లి శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీంలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ పడిపోతున్న మీడియా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని అన్నారు.సమాజంలో సోషల్ మీడియా వినియోగం ఎక్కువగా పెరిగిపోవడం వల్లనే మీడియాపై విలువలు తగ్గుతున్నాయని వివరించారు.సమాజంలో నాలుగవ స్తంభంగా ఉన్న జర్నలిజాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలని సూచించారు.మీడియా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందని. ప్రస్తుతం మీడియాలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా యని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.జర్నలిస్టులు మీడియా చట్టా లపై అవగాహన పెంచుకోవాలన్నారు.జర్నలిస్టుల చట్టా లకై ప్రెస్ అకాడమీ ఆఫ్ ఇండియా ట్రిబ్యూనల్ గా పని చేస్తుందన్నారు.ఇది సుప్రీంకోర్టు అథారిటీలో పనిచేస్తుంద న్నారు.మీడియా సమాచారాన్ని సేకరించటతో పాటు వ్యవస్థలో వినోదాన్ని ఆనందాన్ని పంచటంలో ప్రజల అవసరాలను తీర్చేదిగా ఉండాలని వ్యాఖ్యనించారు. సమాజంలో ఎవరి మనోభావాలు దెబ్బతీసే విధంగా వార్తలు ఉండవద్దని సూచించారు.ప్రజా అవసరాలను తీర్చే విధంగా జర్నలిస్టులు పనిచేయాలనీ సూచించారు.రానున్న రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి మీడియా అకాడమీ పాటు పడుతుందన్నారు.జర్నలిస్టుల సంక్షేమం,భద్రతకు పాటు పడుతుందన్నారు.ప్రజల ఆదరణ, గుర్తింపుతోనే జర్నలిస్టులకు రక్షణ కవచ మన్నారు.మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు.ప్రజా సమస్యలను,వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు ఉండాలన్నారు. సమాజంలో ఏవర్గాం మనోభావాలను దెబ్బతీ యవద్దన్నారు.దాటుతుందని,స్వీయ నియంత్రణ మనమే ఏర్పాటు చేసుకోవాలన్నారు.సోషల్ మీడియా వేగంగా విస్తరిస్తుం దని,కొన్ని పర్యాయాలు హద్దులు దాటి ప్రవరిస్తుందన్నారు.సోషల్ మీడియాకు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. సోషల్ మీడి యాను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలను తీసుకొచ్చే ఆలోచనలో ఉందని వివరించారు.వాస్తవాలను చెప్పటమే జర్నలిస్టులకు రక్షణ..ప్రజలకు ప్రయోజనాకరంగా ఉంటుందనీ అన్నారు.జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త మార్గదర్శకాలు రూ పొందుతున్నాయని,త్వరలోనే కార్య రూపం దాల్చనుందన్నారు.జర్నలిస్టు ల సంక్షేమం,రక్షణ కోసం మీడియా అకాడమీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

### అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు వస్తాయి టీయూడబ్ల్యూజే(ఐజేయు) మఫిషియల్ కమిటీ కన్వీనర్ జి. శ్రీనివాస్

అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డుల తోపాటు ఇండ్ల స్థలాలు త్వరలోనే వస్తాయని మఫిషియల్ కమిటీ కన్వీనర్ జీ శ్రీనివాస్ వివరించారు.త్వరలోనే హెల్త్ కార్డుల జారీపై విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వంపై మీడియా అకాడమీ ఇప్పటికే పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చిందని వివరించారు.మీడియా విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతోనే నిజమైన జర్నలిస్టులకు గుర్తింపు అనేది లేకుండా పోతున్న మాట వాస్తవమని తెలిపారు.కొంతమంది తమ స్వార్ధ పనుల కోసం మీడియాను అడ్డం పెట్టుకొని ఇస్తా రీతిన వ్యవహరిస్తున్నారని, అలాంటి వారికి రోజులు దగ్గర పడ్డాయని విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య మీడియా వారధిగా పని చేయాలే తప్ప విమర్శలకు ఎప్పుడు తావివ్వరాదని సూచించారు.ఐక్యంగా ఉండి పోరాటాలు చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.దేశంలోనే అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అన్న విషయాన్ని ప్రతి జర్నలిస్టు గుర్తుంచుకోవాలని ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం సూచించారు.ఇలాంటి యూనియన్ ముందు ఎన్నో యూనియన్లు వచ్చి వెళ్లిపోయాయే తప్ప ఎక్కడ కూడా నిలువ లేవని గుర్తు చేశారు.గ్రామీణ స్థాయి విలేకరుల నుండి జిల్లా స్థాయి విలేకరుల వరకు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడడమే కాకుండా ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్న యూనియన్ అని గుర్తు చేశారు. షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక..షాద్ నగర్ ప్రింట్ మీడియా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రింట్ మీడియా డివిజన్ అధ్యక్షులుగా బూర్గుల ఫణీంద్ర,(మెట్రో ఈవినింగ్) ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ (ప్రజాదర్బార్),బంగారు మల్లేష్ (ఆంధ్రజ్యోతి చౌదర్ గూడా),సంతోష్ (మన తెలంగాణ నందిగామ),ప్రధాన కార్యదర్శిగా నీరటి శివకుమార్ (అన్స్ ఇండియా షాద్ నగర్),ప్రచార కార్యదర్శిగా శేఖర్ యాదవ్ (ఆంధ్రజ్యోతి కేశంపేట),సంయుక్త కార్యదర్శిలుగా అల్వాల దర్శన్ గౌడ్ (నేటి ప్రభాత సూర్య),ఎం.అనిల్ కుమార్ (ప్రజాపక్షం కొత్తూరు),జగన్ (జై భారత్ న్యూస్ షాద్ నగర్),కోశాధికారిగా శ్రీనివాస్ (నేటి ప్రభాత సూర్య),కార్యవర్గ సభ్యులుగా యాదగిరి,సమీ,రవి,కార్తీక్, నూరుద్దీన్ లతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొనియాల భాస్కర్,సంయుక్త కార్యదర్శి దన్నారం రమేష్, ఈసీ మెంబర్ ఇలియాస్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్,ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు నరసింహ,ప్రధాన కార్యదర్శి ఫయాజ్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జర్నలిస్టులు విష్ణు,రాజు,కాజా సోయల్, రియాజ్,సాబీర్,శేఖర్, శ్రీకాంత్,సంతోష్ కుమార్, శంకర్,సంపత్ కుమార్ మల్లికార్జున్,శివకుమార్,రజాక్,శ్రావణ్ కుమార్ గౌడ్,నాగరాజు,ఎండి సలీం, శ్రీనివాస్,రమేష్,కిరణ్ కుమార్,వెంకటేష్ గౌడ్, రత్నం,గణేష్ లు పాల్గొన్నారు.

## పీ.హెచ్.డీ పట్టా అందుకున్న ఫుట్ బాల్ ప్లేయర్

ఖమ్మం ఫుట్ బాల్ చరిత్రలో అరుదైన ఘనత

రషీద్ కు డాక్టరేట్ పట్ల మైనారిటీ వర్గాల్లో హర్షాతిరేకాలు



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి చెందిన ఒక ఫుట్ బాల్ ప్లేయర్ పి.హెచ్.డీ పట్టా అందుకున్నాడు. ఖమ్మం ఫుట్‌బాల్ చరిత్రలో ఒక ఆటగాడు డాక్టరేట్ పొందడం ఇదే ప్రథమం కావడం




విశేషం. ఖమ్మం నగరం బి కే బజార్ కు చెందిన ఎం.ఏ. రషీద్ ఈ అరుదైన ఘనతకు నాందీ పలికాడు. ఆగస్టు 21న అనగా గురువారం హైదరాబాద్ లో జరిగిన ఉస్మానియా విశ్వ విద్యాలయం కాన్వొకేషన్ కార్యక్రమంలో శారీరక విద్య విభాగంలో రషీద్ పి.హెచ్.డి. పట్టా అందుకోవడం విశేషం. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చైర్మన్ డా. వి. నారాయణన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొగలారం ఆధ్వర్యంలో రషీద్ ఈ గౌరవ పీ.హెచ్.డీ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. రషీద్ తండ్రి మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రభుత్వ ఉద్యోగి. విద్యుత్ శాఖలో పని చేసి రిటైర్ అయ్యారు. చిన్ననాటి నుంచి శ్రమించే మనస్తత్వం కలిగిన రషీద్ చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తూ ఉండేవాడు. జీవితంలో ఏదైనా ఒక ప్రత్యేకతను సాధించాలన్న పట్టుదలతో కష్టపడి తన ప్రతిభను చాటేవాడు. తాజాగా అతనికి పీ.హెచ్.డీ పట్టా



దక్కడంతో ఖమ్మం ఫుట్ బాల్ చరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడు. కాగా ఖమ్మం నగరానికి చెందిన ఒక మైనారిటీ యువకుడు పీ.హెచ్.డీ డాక్టరేట్ పట్టా పొందడం పట్ల ఖమ్మంలోని మైనారిటీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. అవామీ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ చైర్మన్ హాఫీజ్ మహ్మద్ జవ్వాద్ అహ్మద్ డాక్టరేట్ సాధించిన రషీద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గణేష్ విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి

సీఐ టీవీ శ్రీనివాసరావు




నేటి శుభోదయ 21 ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి: ఈ నెల 27 న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కారంపూడి సర్కిల్ సీఐ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. కారంపూడి సర్కిల్ సీఐ కార్యాలయంలో అయన మాట్లాడుతూ కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు,నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులను తీసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు పరిమిషన్ కు మీసేవ ద్వారా లేదా పోలీస్ స్టేషన్ లో తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాసు పాలుగోన్నారు.

## మున్సిపల్ అభివృద్ధి పనులపై సమీక్ష



మాచెర్ల ఆర్సీ ఇంచార్జ్ ఆగష్టు 21(నేటి శుభోదయ): మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో మునిసిపల్ చైర్ పర్సన్ మదర్ సాహెబ్ అధ్యక్షతన సచివాలయ సెక్రెటరీలతో సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. ప్రతి వార్డులో ప్రాధాన్యత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల సహకారం లభిస్తే మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మదర్ సాహెబ్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ డి వేణు బాబు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబుకు సన్మానం



మాచర్ల ఆర్సీ ఇంచార్జ్ ఆగష్టు 21(నేటి శుభోదయ): మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ నుండి అవార్డు అందుకున్న సందర్భంగా, మాచర్ల మీనాక్షి కంటి ఆసుపత్రి చైర్మన్ చిరుమామిళ్ళ కృష్ణయ్య, డైరెక్టర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, దుస్సాలువతో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, వేణుబాబు మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీనియర్ మేనేజర్ బందారు సాల్మన్ రాజు, మేనేజర్ సాంబశివరావు, మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ తహాశీల్దార్ అవార్డు గ్రహీత బందెల కిరణ్ కుమార్ కు ఘన సన్మానం



నేడు శుభోదయ 21 ఆగస్టు పల్నాడు జిల్లా మాచర్ల : 15 ఆగస్టు 2025 న పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహాశీల్దార్ అవార్డు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు చేతుల మీదుగా అందుకున్న మాచర్ల తహాశీల్దార్ బందెల కిరణ్ కుమార్ ను గురువారం దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాచర్ల తహాశీల్దార్ ఆఫీస్ నందు శాలవాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ



మాచర్ల తహాశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు ఉత్తమ తహాశీల్దార్ గా అవార్డు రావడం గర్వంగా ఉందని, మాచర్ల తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన అతికొద్ది కాలంలోనే మాచర్ల మండల ప్రజల మన్ననలు పొందినటువంటి వ్యక్తి కిరణ్ కుమార్ అని, ఆయన వివిధ సమస్యలు పై తహాశీల్దార్ ఆఫీసుకు వస్తున్నటువంటి అర్జీదారులను ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంచి మనసున్న తహాశీల్దార్ కిరణ్ కుమార్ అని భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఉన్నత పదవులు చేపట్టాలని భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు మాట్లాడుతూ మాచర్ల తహాశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు అవార్డు రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఇలాంటి మంచి తహాశీల్దార్ మాచర్ల మండలానికి రావడం మండల ప్రజలంతా గర్వించదగ్గ విషయం అన్నారు. తహాశీల్దార్ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలియజేసిన వారిలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, దళిత సీనియర్ నాయకులు పొన్నాల ప్రవీణ్ కుమార్ నాగేండ్ల కాటయ్య, జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పట్టా ప్రభుదాస్ వికలాంగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ మీరా తదితరులు ఉన్నారు.

## మదమంచిపాటి వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం లో ప్రభుత్వ చీఫ్ విప్ జివి



నేటి శుభోదయ 21 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ మండలం శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన నూతన చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే శ్రీ జి.వి. ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవస్థాన నూతన చైర్మన్‌గా ఎంపికైన మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీ జివి గారు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఆలయ అధికారులు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ భద్రాద్రి పర్యటన ను జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు






భద్రాచలం, నేటి శుభోదయ ::: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సెప్టెంబర్ మొదటి వారంలో భద్రాచలం లో పర్యటించనున్నారని మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఈ పర్యటన ను గులాబీ శ్రేణులు జయప్రదం చేయాలని ఆయన కోరారు. గురువారం స్థానిక హరిత హెూటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగిన గులాబీ జెండా ఎగరాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని,



ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు, కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఇరిగిదిండ్ల. లాజర్ నియామకం

### ఆదేశాలు జారీచేసిన వైసీపీ అధ్యక్షులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి




నేటి శుభోదయ 21 ఆగస్టు పల్నాడు జిల్లా మాచర్ల : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఇరిగిదిండ్ల. లాజర్ ను నియమిస్తూ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీచేసారు. లాజర్ మాచర్ల నియోజకవర్గంలో క్రియశీలక కార్యకర్తగా పనిచేస్తూ అంచలంచాలుగా ఎదిగారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేయడంతో గత స్థానిక సంస్థల ఎన్నికలలో లాజర్ తల్లికి గ్రామసర్పంచ్ గా అవకాశం కల్పించింది అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం. లాజర్ కు అన్ని వర్గాల ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారు. అంతేకాకుండా మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కి అత్యంత సన్నిహితులు కావడంతో అయన ప్రతిపదన మేరకు రాష్ట్ర పార్టీ అధిష్టానం ఈ పదవిని లాజర్ ను నియమించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా లాజర్ మాట్లాడుతూ తన నియామకానికి విశేషంగా కృషిచేసిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులకు ఈ సందర్భంగా లాజర్ ధన్యవాదములు తెలిపారు. లాజర్ నియామకం పట్ల ఆయనకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, మైనారిటీ నాయకులు ఆరిఫ్, బూత్ కమిటీ మండల అధ్యక్షులు కోట. శివరెడ్డి, మాజీ ఎంపీపి పంగులూరి. వెంకటనరసయ్య, మండల ప్రచార విభాగం అధ్యక్షులు కాట. శ్రీనివాసరావు, యువజన విభాగం నాయకులు బైరెడ్డి. బసివిరెడ్డి, జక్కిరెడ్డి. నాగిరెడ్డి, గుద్దేటి. ఎలీషా, బత్తిన. శ్రీను, వేముల. లింగయ్య తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు లాజర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా మహిళల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ ఏర్పాట్లు పరిశీలన..



నేటి శుభోదయ 21 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : నిర్మలా ఐసీఎస్ఈ స్కూల్ క్యాంపస్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా ఏర్పాట్లను పాఠశాల సుపీరియర్ సిస్టర్ సిసిలీ , హెడ్మిస్ట్రెస్ సిస్టర్ రాణి మరియు పాఠశాల పి ఈ టి శ్రీనివాసరావు, బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్, ఎన్ఎస్ పి హై స్కూల్ పిడి ఆర్.రాధా కృష్ణ మూర్తి లు ఏర్పాట్ల ను పరిశీలించారు. 22/08/25 వ తేదీ నుండి ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ వై. శ్రీనివాసరావు,



ప్రెసిడెంట్ ఈ. శివ శంకర్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు మహిళల జట్టు, సబ్ జూనియర్ బాలికల జట్లకు 28/08/25 వరకు శిక్షణా శిబిరాలు ను నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. ఇక్కడ శిక్షణ పొందిన జిల్లా జట్లు ఈనెల 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చేవూరు లో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొననున్నారు. క్రీడాకారులకు ఉచిత వసతి మరియు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. పి.ఆంజనేయులు, పి.ఈ.టి సంధ్య, మరియు పాఠశాల సిస్టర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**(నేటి శుభోదయ):** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# అంగన్వాడీ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ఎన్.ఆర్.సి. సెంటర్ ల ఉపయోగంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

### అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి, టాయిలెట్, విద్యుత్ సరఫరా పనులు పూర్తి

### 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో హాజరు నమోదు

### మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.



శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గురువారం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో తీవ్రమైన పోషకాహార లోపం గల పిల్లలు ఎంత మంది ఉన్నారు, వారిలో హెల్త్ సపోర్ట్ అవసరం ఉన్న పిల్లల జాబితా సిద్ధం చేసి న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ మద్దతుతో బాగు చేయాలని అన్నారు. న్యూట్రిషన్ రీహబిలిటేషన్ సెంటర్ నందు పిల్లలతో పాటు సహాయార్థం ఒక మనిషి కూడా చోటు కల్పించి అవసరమైన ఆహారం ఇతర ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. పిల్లల ఎదుగుదల మానిటరింగ్ ను నిర్లక్ష్యం చేస్తే ఖమ్మం జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదని, ఇతర జిల్లాలకు బదిలీ చేసుకొని వెళ్లి పోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదల మానిటరింగ్ రెగ్యులర్ గా చేయాలని, వైద్య సహాయం అవసరం ఉన్న పిల్లలను గుర్తించి, వారికి జిల్లా ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులచే అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. పోషకాహార లోపం గల పిల్లలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో వారికి చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని, ఎన్.ఆర్.సి. యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవసరమైన పిల్లలు, తల్లిదండ్రులు ఉపయోగించుకునే లా చూడాలని అన్నారు. పోషకాహార లోపం గల పిల్లల సంఖ్య రాబోయే రోజులలో తగ్గించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని అన్నారు. ఎన్.ఆర్.సి. సెంటర్, జిల్లా ఆసుపత్రిలోని వైద్య నిపుణులు, బాలామృతం ప్లస్ సరఫరా వంటి చర్యలు పక్కాగా తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులతో రెగ్యులర్ గా చర్చించాలని, ఎన్.ఆర్.సి. సెంటర్ కు వెళితే కలిగే లాభాలను వారికి వివరించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ మహిళలు, పిల్లలు హాజరు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా 100 శాతం జరిగేలా చూడాలని, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం అవసరమైన మరమ్మత్తు పనులు సత్వరం పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్తి చేసిన పనులను పరిశీలించి అంగన్వాడీ టీచర్లు సర్టిపై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపిఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్థిక ప్రణాళికలో అగ్రగామి: 94% ముందస్తు ప్రణాళిక, 87% లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ పథకాలను పరిగణనలోకి తీసుకుంటారు ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ మరియు ఐఎంఆర్బి కాంతర్ సంయుక్తంగా తెలంగాణలో నిర్వహించిన అధ్యయనంలోని ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి:

### తెలంగాణ ముఖ్యాంశాలు:




నేటి శుభోదయ : లైఫ్ ఇన్సూరెన్స్‌ను పొదుపు - రక్షణ సాధనంగా గుర్తింపు - 100% 90% మంది టెలివిజన్ ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ గురించి తెలుసుకున్నారు, 56% ఇన్సూరెన్స్ ఏజెంట్ల ద్వారా సమాచారం పొందారు 38% మంది వచ్చే 3 నెలల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయాలనే ఉద్దేశం వ్యక్తం చేశారు 78% మంది లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్స్ గురించి అవగాహన కలిగి ఉన్నారు సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ హైదరాబాద్, ఆగస్టు 21, 2025: ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ మరియు ఐఎంఆర్బి కాంతార్ కలిసి నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం, తెలంగాణ – ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతం – భవిష్యత్ దృష్టి కలిగిన ఆర్థిక అవగాహన మార్కెట్‌గా వెలుగుచూసింది. ఈ అధ్యయనం, దేశవ్యాప్తంగా లైఫ్ ఇన్సూరెన్స్ విస్తరణలో ప్రాంతీయ సమాచారం ఎంత ముఖ్యమో స్పష్టం చేసింది. ఈ డేటా, భారతదేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహనను పెంచడానికి ప్రాంతానుసారంగా ప్రత్యేక వ్యూహాలను రూపొందించేందుకు ఉపయోగపడుతుంది. మార్కెటింగ్ డేటా మరియు అనలిటిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి అయిన కాంతర్‌కు, "సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్" ప్రచారం కోసం వినియోగదారుల మనస్తత్వాన్ని అర్థం చేసుకునే బాధ్యత అప్పగించబడింది. ఈ అధ్యయనం ప్రకారం, తెలంగాణ రాష్ట్రం ప్రణాళికా దృక్పథం, పెట్టుబడుల నియంత్రణ, అధిక లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహనలతో కూడిన అరుదైన సమ్మిళితాన్ని చూపిస్తోంది. అందువల్లే "సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0" ప్రచారం అమలులో కీలకమైన రాష్ట్రంగా అవతరించింది.తెలంగాణలో 94% మంది ప్రతిస్పందకులు ముందుగానే ప్రణాళిక వేసుకుని అనూహ్య జీవిత సంఘటనలకు సిద్ధమవ్వడాన్ని ఇష్టపడుతున్నారు. అదనంగా, 87% మంది తమ ఆర్థిక భద్రత పట్ల వాస్తవికమైన మరియు ఆశావహమైన దృక్పథాన్ని వ్యక్తం చేశారు. అలాగే, 84% మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నారని, అంతే స్థాయిలో 87% మంది దూకుడుగా సేవింగ్స్ చేసి ముందుగానే రిటైర్ కావాలనే ఆకాంక్షను వెల్లడించారు, ఇది సర్వేలో పాల్గొన్న మెట్రో మార్కెట్లలో అత్యధికం.

తెలంగాణ ముఖ్యాంశాలు:

లైఫ్ ఇన్సూరెన్స్‌ను ఒక సేవింగ్స్ మరియు రక్షణ సాధనంగా 100% అవగాహన 90% మంది టెలివిజన్ ద్వారా, 56% మంది ఇన్సూరెన్స్ ఏజెంట్ల ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ గురించి తెలిసుకున్నారు 38% మంది వచ్చే 3 నెలల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయాలనుకుంటున్నారు లైఫ్ ఇన్సూరెన్స్‌లోని సేవింగ్స్ ప్లాన్ల గురించి 78% అవగాహన కలిగి ఉన్నారు 54% మంది చైల్డ్ ప్లాన్లకు పరిచయం ఉన్నారు 87% మంది లంప్ సం లేదా నెలసరి ఆదాయం ఇచ్చే సేవింగ్స్ ప్లాన్‌లను పరిగణించనున్నారని తెలిపారు ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ , సహ–చైర్‌పర్సన్, శ్రీ వెంకటాచలం, మాట్లాడుతూ "తెలంగాణ ఆర్థికంగా జాగ్రత్తతో ముందడుగు వేస్తోంది రక్షణ, ప్రణాళిక, ముందస్తు రిటైర్మెంట్ కీ ప్రాధాన్యం". "ఇక్కడ లైఫ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడానికి సిద్ధత మాత్రమే కాకుండా, దీన్ని దీర్ఘకాలిక సంపద సృష్టి సాధనంగా వినియోగించాలనే ఆసక్తి కూడా బలంగా కనిపిస్తోంది."అని అన్నారు.

తదుపరి దశలు: ప్రాంతీయ అవగాహన ం ఉత్పత్తి స్పష్టత

"సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్" ప్రచారం లో భాగంగా, ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ తెలంగాణలో అవగాహన పెంచేందుకు కింది కార్యక్రమాలను చేపట్టనుంది:

సేవింగ్స్ మరియు చైల్డ్ ప్లాన్‌లపై విద్యా కథలు ప్రాంతీయ టీవీ మరియు డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రచారాలు లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించిన కుటుంబాల నిజజీవిత విజయ కథలు ఇటీవల ప్రారంభమైన "సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0" ప్రచారం రాష్ట్రంలో ప్రజల్లో లైఫ్ ఇన్సూరెన్స్‌పై నమ్మకాన్ని బలోపేతం చేయడమే కాకుండా, టర్మ్ మరియు సేవింగ్స్ ప్లాన్‌ల వంటి కీలక ఉత్పత్తులపై లోతైన అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. నిజజీవిత కథలు మరియు సరళమైన సందేశాల ద్వారా, లైఫ్ ఇన్సూరెన్స్‌ను మరింత దగ్గరగా, అర్థమయ్యేలా మరియు అందుబాటులో ఉంచడమే ఈ ప్రచారం ఉద్దేశ్యం. కమిటీ యొక్క లక్ష్యం భారతీయ పౌరులను కేవలం అవగాహన వద్ద ఆపకుండా, విద్య నుండి రిటైర్మెంట్ వరకు ప్రతి దశలో లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థిక రక్షణ పొందేలా ప్రణాళికలను అమలు చేయించడం.

# ప్రత్యేక వృద్ధాప్య సంరక్షణ కొరకు కేర్ హాస్పిటల్స్ మరియు ఎమోహా భాగస్వామ్యం

### ఈ కీలక భాగస్వామ్యం వృద్ధుల సంరక్షణలో కొత్త ప్రమాణాలను తీసుకొస్తోంది. వైద్య నైపుణ్యాన్ని సమగ్ర మద్దతుతో కలిపి, వృద్ధుల జీవితాలను మరింత సురక్షితం, సంతోషకరం చేస్తోంది




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ హైదరాబాద్, ఆగస్టు 21, 2025.: ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవంలి సందర్భంగా, కేర్ హాస్పిటల్స్, దేశంలోని ప్రముఖ వృద్ధుల సంరక్షణ సంస్థ అయిన ఎమోహా తో కలిసి, హైదరాబాద్‌లో వృద్ధుల సంరక్షణలో కొత్త దిశ చూపే ఒక ముఖ్యమైన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా వృద్ధులకు వైద్యపరంగా మాత్రమే కాకుండా, భావోద్వేగపరంగానూ తోడ్పాటు అందించే పూర్తి స్థాయి సంరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి తల్లి, తండ్రి సురక్షితంగా, ఆదరణగా, శ్రద్ధగా ఉండేలా చూసే దిశగా ఇది ఒక పెద్ద ముందడుగు కానుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా అక్టోబర్ 1, 2025న హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక జెరియాట్రిక్ కేర్ ఫెసిలిటీ ప్రారంభం కానుంది. వృద్ధుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ యూనిట్‌లో సమగ్ర వృద్ధాప్య సమస్యల అంచనా నుండి ఆధునిక వైద్య చికిత్సల వరకు అన్ని సేవలు అందించబడతాయి. దీర్ఘకాలిక మరియు సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో ఉన్న వృద్ధులకు ఇది మొదటిసారి అందించే ప్రత్యేక వైద్య సంరక్షణ కేంద్రంగా నిలుస్తుంది. ఈ భాగస్వామ్యం వల్ల ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే వృద్ధులకు ఇంట్లోనే నిపుణుల వైద్య సహాయం, కరుణతో కూడిన సంరక్షణ అందుతుంది. దీంతో తిరిగి అనారోగ్యం పాలయ్యే ప్రమాదం, మళ్లీ ఆసుపత్రిలో చేరే అవసరం, భావోద్వేగ క్షోభలు తగ్గుతాయి. డిశ్చార్జ్ అయిన తర్వాత ఎమోహా శిక్షణ పొందిన కేర్‌టేకర్లు, నర్సులు, సంరక్షణ బృందం ముందుకు వచ్చి మందులు ఇవ్వడం, ప్రాణాధారాలను చెక్ చేయడం, రోజువారీ ఆరోగ్య అవసరాలు తీర్చడం వంటి సేవలు అందిస్తారు. దీంతో వృద్ధులు తమ ఇళ్లలోనే సౌకర్యంగా, సురక్షితంగా కోలుకునే అవకాశం పొందుతారు. సంరక్షణలో భావోద్వేగం కూడా అంతే ప్రధానమైనది. ఎమోహా యాప్ ద్వారా పెద్దలు దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ కమ్యూనిటీతో ఎప్పుడూ కనెక్ట్ అయి ఉంటారు. ఆన్‌లైన్ ప్రోగ్రాంలు, ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈవెంట్లు వీరిని ఉత్సాహంగా, ఆనందంగా ఉంచుతాయి. ఎమోహా కమ్యూనిటీ–ఫస్ట్ విధానం, స్థానిక స్థాయిలో ఉన్న సహకారం వల్ల పెద్దలు ఎప్పుడూ ఒంటరిగా ఉండరు. వారు తమ కుటుంబాలతో పాటు సమాజంలో చురుకుగా, కలిసిమెలసి, విలువైన వారిగా కొనసాగుతారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "కేర్ హాస్పిటల్స్‌లో మేము ఎప్పుడూ సమగ్ర ఆరోగ్య సేవలను, ప్రజల మారుతున్న అవసరాలకు తగ్గట్టుగా అందించడాన్ని నమ్ముతాం. ఎమోహా తో ఈ కొత్త అనుబంధం వృద్ధుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఉంది. మా క్లినికల్ నైపుణ్యాన్ని, వృద్ధులకు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందించే పూర్తి స్థాయి వ్యవస్థతో కలపడం ద్వారా సీనియర్ సిటిజన్‌ల పట్ల మా నిబద్ధతను మరింత బలపరిచాం. ఈ సహకారం వృద్ధాప్య సంరక్షణలో మా సేవలను విస్తరించడమే కాకుండా, సీనియర్లు విలువైనవారిగా, సురక్షితంగా మరియు ఆదరణ పొందే వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడుతుంది" అని తెలిపారు. "వృద్ధులను చూసుకోవడం అంటే కేవలం అనారోగ్యానికి చికిత్స చేయడం మాత్రమే కాదు. వారు గౌరవంగా, భద్రతతో, ఆనందంగా జీవించేలా చూడటం కూడా అంతే ముఖ్యమైంది. కేర్ హాస్పిటల్స్‌తో కలిసి, మేము ఒకే విశ్వసనీయ అంబరంలో శారీరక సంరక్షణతో పాటు భావోద్వేగ మద్దతు కలిసిన సంపూర్ణ వాతావరణాన్ని అందిస్తున్నాము" అని ఎమోహా ఎల్డర్‌కేర్ సీఈఓ – సహ వ్యవస్థాపకుడు సౌమ్యజిత్ రాయ్ తెలిపారు. హైదరాబాద్‌లో వృద్ధుల కోసం అత్యంత సమగ్రమైన సంరక్షణ వాతావరణాన్ని నిర్మించే దిశగా ఎమోహా, కేర్ హాస్పిటల్స్ కలిసి కీలకమైన అడుగు వేస్తున్నాయి. ఎందుకంటే "టుగెదర్ వి కేర్ – టుగెదర్ వి పుట్

## హాండ్స్ ఆఫ్ కంపాషన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి పై అవగాహన సదస్సు..



వినుకొండ(నేటి శుభోదయ): స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హెచ్ఐవి /ఎయిడ్స్, మరియు మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహనా కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మరియు



వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ మరియు ఐ సి టి సి కౌన్సిలర్ సురేశ్ పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి విద్యార్థి, ప్రతి ఒక్కరు డ్రగ్స్ వినియోగం కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరమని తెలియజేసారు. ఐ సి టి సి కౌన్సిలర్ సురేశ్ మాట్లాడుతూ మన చుట్టూ జరిగే సామాజిక విషయాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని కోరారు.



మాదక ద్రవ్యాల వినియోగం, హెచ్ఐవి పై పోరాటంలో యువత పాత్ర చాల ముఖ్యమని, యవ్వన దశలో ఉన్న యువత సరియైన లక్ష్యంతో తమ జీవితంలో విజయం సాధించాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు. హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు పిఎం ఉదయరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు 2 నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం లో ఏబిసి వ్యూహం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి, మూఢ నమ్మకాలు, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చని చెప్పటం జరిగింది. ఔట్రీచ్వర్కర్స్ జయలక్ష్మి ,ఆశా మరియు రమేశ్ ,విజయ ,రేహ్మత ,అనుష ,జక్రయ్య పాల్గొనటం జరిగింది.

## ఆర్ఎంపి అండ్ పి ఎం పి కారంపూడి మండల అధ్యక్షుల ఎన్నికలు

**(నేటి శుభోదయ):** కారంపూడి మండలం ఆర్.ఎం.పి అండ్ పిఎంపి అసోసియేషన్ ఎలక్షన్స్ 213/84 మిత్రులకు ఒక ముఖ్య సమాచారం . కారంపూడి మండల ప్రెసిడెంట్ గా ఎలక్షన్ జరుపుకుందామని ఒక నిర్ణయానికి వచ్చాము. అందువలన నామినేషన్ వేయడానికి ఈ నెల 22 ,23 ,24 తారీకున ఏర్పాటు చేశారు. మండల ప్రెసిడెంట్ గా నామినేషన్ వేసేవారు 2000 రూపాయలను డివిజన్ అధ్యక్షులు కేపీ వెంకయ్య గారికి డిపాజిట్ చేయవలెను. 9246756792 ఫోన్ పే %ఌ% కాంటాక్ట్. నామినేషన్ వెనక్కి తీసుకునేందుకు 25వ తారీఖున ఖరారు చేశారు. కానీ డిపాజిట్ చేసిన 2000 రూపాయలను మరల తిరిగి ఇవ్వడం అనేది జరగదు. దీనికి సిద్ధపడి 26 వ తారీఖున ఉదయం 10:00 నుండి 1:00 వరకు ఎలక్షన్స్ జరిగే సమయం. వెంటనే ఎలక్షన్ ఫలితాలు లెక్కించే నూతన అధ్యక్షుడు పేరును ప్రకటిస్తారు.. నూతన ఐడి కార్డులు ఉన్నవారు మాత్రమే ప్రెసిడెంట్ కి పోటీదారులు మరియు ఓటు వేయడానికి అర్హులు. ఇట్లు పిడుగురాళ్ల డివిజన్ అధ్యక్షులు..

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



నేటి శుభోదయ 21 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులపై ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు గారు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో



విద్యుత్ శాఖ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.పట్టణంలో విద్యుత్ సంబంధిత సమస్యలు, నూతన కనెక్షన్ల జారీ, విద్యుత్ లైన్ల ఆధునీకరణ వంటి అంశాలపై జీవి గారు అధికారులతో చర్చించారు. వేసవి కాలంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధికారులు, కూటమి నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుష్ప యాగం



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, ఆగస్టు 21 (నేటి శుభోదయ) : తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక



సహాయంతో సమరత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఓమ్మంగిలో నిర్మించిన శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం స్వామి అమ్మవార్ల శ్రీ పుష్ప యాగాన్ని వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఏడు రోజులు పాటు స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ



లలిత బాలాజీ మహిళా సేవా కమిటీ వారు ఒమ్మంగిలోని ఉమా రామలింగేశ్వర ఆలయము నుండి మొదలుకుని గ్రామంలో గల నూకాలమ్మ, మహాలక్ష్మి, దుర్గాదేవి ఆలయముల నుండి మేల తాళాలతో ఊరేగింపుగా స్వామివారికి సారెను సమర్పించడం జరిగినది. ఆలయ కమిటీ సభ్యులు కొప్పన కోటేశ్వరరావు బ్రహ్మోత్సవాలలో స్వామివారికి వెండి పాదములను సమర్పించడం జరిగినది.శ్రీ బాలాజీ ఆలయ నిర్మాణ కమిటీ మరియు స్వామివారి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల ఆర్థిక సహాయ సహకారాలతో భారీ ఎత్తున అన్నదానం నిర్వహించబడినది భక్తులు విరివిగా పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## ఏపీలో తొలగించిన దివ్యాంగుల పెన్షన్ల వారికి మరో అవకాశం



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 21 ) ఏపీలో పెన్షన్ కు అనర్హులుగా నోటీసులు అందుకున్న దివ్యాంగులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. తాము పెన్షన్కు అర్హులమని భావించే వారు వెంటనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. సమీపంలోని ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. అర్హుల గుర్తింపులో అక్రమాలు జరిగాయని, నోటీసులు అందుకున్నవారు సదరం శిబిరాల్లో మరోసారి వైకల్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గోల్ హనుమాన్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆరెకటిక సంఘం లో ఆరెకటిక నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 21(నేటి శుభోదయ): నిజామాబాద్ పట్టణ కేంద్రంలోనీ గోల్



హనుమాన్ దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. గోల్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా బండారి నరేందర్, డైరెక్టర్లుగా తోడుపునూరి రామ్మోహన్, గుండ సుధీర్, కరిపె లింగం, క్యాసారం విజయకుమార్, ఉప్పరి స్వప్న, గంట జ్యోతి లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ గోల్ హనుమాన్ ఆలయం చాలా పురాతన మైనది మహిమలు గల దేవాలయం,నాకు ఆలయల అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన ఆంజనేయ స్వామివారికి సదా పాత్రుడనని,ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని హనుమంతుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు.అనంతరం వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ ను విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ**

పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే విద్యుత్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని వినాయక ఉత్సవ ఊరేగింపులో అప్రమత్తంగా ఉండి విద్యుత్ తీగలను ఉత్సవ విగ్రహాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు.కేబుల్ వైర్లను తొలగించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి గణేష్ శోభ యాత్రలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పట్టణ ఆరకటికె నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు న్యామతాబాద్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మిరియాల్ కార్ మోహన్,క్యాషియర్ గా ఆంకర్ శ్రీనివాస్ లను అభినందించారు. ఆరెకటిక సమాజానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.నూతనంగా ఎన్నికైన వారు ఎలాంటి స్వార్థాలకు పోకుండా సంఘ అభివృద్ధికి సంఘంలోని నిరుపేదలకు అండగా ఉంటూ అందరికి ఆదర్శంగా ఉండాలి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి వారికి అండగా ఉంటుందని,సంఘంలోని నిరుపేదలను గుర్తించి వారికి ఇంద్రమ్మ ఇల్లు అవకాశం కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, నూడా చైర్మన్ కేశ వేణు,గడుగు గంగాధర్,నరాల రత్నాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఆల్ ఇండియా 128 ర్యాంక్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏఐసిటిఈ -ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో విడుదల చేసిన ఆల్ ఇండియా ర్యాంకింగ్స్లో శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కళాశాల 128వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ అల్ ఇండియా స్థాయి లో



శ్రీ చైతన్య 128వ స్థానం సాధించడం శ్రీ చైతన్య విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ-అకాడమిక్ అనుసంధానానికి నిదర్శనం అన్నారు. విద్యార్థులకు మరిన్ని ఇంటర్న్షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించి భవిష్యత్తులో ఇంకా మెరుగైన ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు.ప్రపంచ పురోగతన దిశ లో ముందుకు వెళ్తున్న అంశాలు అయిన నూతన టెక్నాలజీ లు అయినా ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, వి ల్ స్ ఐ చీప్




డిజైన్, సెమికండక్టర్, పవర్ సిస్టమ్స్, లేత్ టెక్నాలజీ వంటి అంశాల పై పలు బహుళ స్థాయి సంస్థలతో ఒప్పందం చేసుకొని వాటిలో విద్యార్థులకు ఇంటర్నషిప్స్ అంధిస్తున్నామని, దీని ద్వారా విద్యార్థుల నుతన ఆవిష్కరణ ల కు ఎంతో తోడపాటు అందిస్తూ నూతన టెక్నాలజీ పై పూర్తి స్థాయి అవగహన ఏర్పడుతుంది అని దీని ద్వారా మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయి అని అన్నారు. గత విద్యా సంవత్సరంలో 468 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే 100 శాతం ప్లేస్మెంట్ ఇచ్చిన కళాశాల గా శ్రీ చైతన్య ముందు వరుసలో ఉంది అని అన్నారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ ఈ విజయానికి విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, మేనేజ్మెంట్ అందిస్తున్న నిరంతర కృషి కారణమని, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు ఎంతో తోడ్పడ్డాయని అన్నారు, భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించి జాతీయ స్థాయిలో మరింత ప్రతిష్టాత్మక ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ ఇంటర్న్షిప్‌ల ద్వారా విద్యార్థులలో ప్రాక్టికల్ నాలెడ్జ్, ఇండస్ట్రీ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయి అని ఇవి భవిష్యత్తులో వారి ఉద్యోగావకాశాలను విస్తరించడానికి తోడ్పడతాయి అని తెలిపారు. ఇంజనీరింగ్ లో చేరిన మొదటి విద్యా సంవత్సరం నుంచే మార్కెట్కు తగ్గ అవసరాలకు అనుకూలంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా ప్రముఖ సంస్థలైన ఐబీఎం, ఇన్ఫోసిస్, హెచ్ సి యల్,ఐసిటి వంటి సంస్థలతో అవగాహన ఒప్పందం ఏర్పరచుకున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇంటర్న్షిప్‌ల ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ అనుభవాన్ని పొందుతూ జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకుంటున్నారు అన్నారు. ఈ ర్యాంక్ మా బాధ్యతను మరింతగా పెంచిందని రాబోయే రోజుల్లో నూతన టెక్నాలజీల విద్యార్థులకు చేరవేసే విధంగా ప్రయత్నిస్తామని, ఇంకా ఉన్నత ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి,శ్రీ కుమార్ పాల్గొన్నారు.

## నేడు నాటిన మొక్కలు భావితరాలకు వృక్షాలై మంచి వాతావరణం తో పాటు ప్రాణవాయును అందిస్తుంది





షాద్ నగర్,ఆగస్టు21(నేటి శుభోదయ):నేడు నాటిన మొక్కలు భావితరాలకు వృక్షాలై మంచి వాతావరణం తో పాటు ప్రాణవాయును అందించి మన ప్రాణాలను కాపాడతాయని కొత్తూరు మండల తహసిల్దార్ రవీందర్ రెడ్డి తెలిపారు.గురువారం కొత్తూరు మండలం వైఎం తండా,పులిచర్ల కుంట గ్రామపంచాయతీలలో రాక్ శాండీ మనశత్ కంపినీ,సాయి బాబ స్టోన్ మెటల్స్ ఇండస్ట్రీస్,ఎల్ ఎల్ పి ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమానికి కొత్తూరు తహసిల్దార్ రవీంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ ప్రజలకు పండ్ల మొక్కలు 300కు పైగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పి.పూర్ణచంద్,సాయి బాబా స్టోన్ క్రషర్ ఎండి వెంరేడి రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామచందర్,వైఎం తాండ మాజీ సర్పంచ రమేష్



నాయర్,బిఆర్ఎస్ నాయములు బాబురాజ్ నాయక్,వాల్యానాయర్,గోటిందనాయక్,హరినాయక్, కంపెనీ పి ఆర్ ఓ దీక్షితులు,శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## సంక్రాంతికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా 2 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు



**విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 21 ) ఏపీలో గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి కీలక సమీక్ష.. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదేశాలు, సంక్రాంతికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా 2 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు.**

## తల్లి చెంతకు తప్పి పోయిన బాలికలు..



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 21 ) గత రాత్రి ఇంటినుండి అదృశ్యమైన బాలికలను కంచరపాలెం పోలీసులు తల్లి చెంతకు చేర్చారు. ఈమేరకు గవర కంచరపాలెం ప్రాంతానికి చెందిన గేదెల రేఖ స్థానికంగా రైల్వే స్టేషన్ వద్ద ఒక స్టాల్ లో పని చేస్తుంది. ఈక్రమంలో సోమవారం తన ఇద్దరు కుమార్తెలు గేదెల శృతి ( 9 ,) గేదెల ప్రీతి (10) ఇంటి వద్ద ఉంచి సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు విధులకు వెళ్ళిన రేఖ రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి చేరుకోగా ఆ సమయంలో ఇంట్లో బాలికలు లేకపోవడాన్ని గుర్తించి సమీప ప్రాంతాల్లో వెతికింది. అయితే ఎంతసేపటికి బాలికల ఆచూకీ లభించకపోవడంతో ఆమే సోమవారం రాత్రి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తక్షణం స్పందించిన కంచరపాలెం పోలీసులు బాలికల అదృశ్యమైన విషయాన్ని అన్ని వాట్సాప్ గ్రూప్ లో వైరల్ చేశారు. ఇదిలా ఉండగా కంచరపాలెం ప్రాంతానికి చెందిన సబీనా అనే ఒక మహిళ బాలికలు ఆర్ పి పేట రైల్వే ట్రాక్ సమీపంలో ఒక జిమ్ ఆవరణలో సంచరించడానికి గుర్తించి బాలికలను ప్రశ్నించింది. తమ ఇంట్లో ఒక మొబైల్ ఫోన్ పోయిందని తల్లి వస్తే మందులు ఇస్తుందని భయంతో ఇంటి నుండి బయటకు వచ్చామని బాలికలు చెప్పడంతో ఆమే విషయాన్ని స్థానిక అంగన్వాడీ టీచర్ ఎస్. సుశీల కు సమాచారం అందించింది. అయితే రాత్రి సమయం కావడంతో బాలికలను తమ ఇంటి వద్ద ఉంచాలని ఉదయం చిన్నారులను పోలీస్ స్టేషన్ అప్పగిద్దామని సూచించింది. విషయాన్ని ఉదయం సచివాలయం ఎం ఎస్ కె కు సమాచారం ఇవ్వడంతో అప్పటికే బాలికలు అదృశ్యమైనట్లు కంచరపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిందని దీంతో బాలికలను కంచరపాలెం సిఐ రవికుమార్ నేతృత్వంలో బాలికలను ఆమె తల్లికి అప్పగించారు.

## అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### కంచర పాలెం సిఐ రవికుమార్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 21 ) బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని కంచరపాలెం సిఐ రవికుమార్ తెలిపారు ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కంచరపాలెం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కంచరపాలెం, కప్పరాడ, బర్మా క్యాంప్ తదితర ప్రాంతాల్లో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తక్షణం పోలీసు లకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు అదేవిధంగా అసాంఘిక కార్య కలాపాలు సాగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కంచర పాలెం సిఐ రవి కుమార్ హెచ్చరించారు ఇకపై నిత్యం సమస్యత్మక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.


Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620